నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 6 జనవరి 2024 : పేజీలు 15

## వైసిపితోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొరసానిపల్లి పంచాయతీ రామాపురం గ్రామంలో సిఎస్ఐ చర్చి నిర్మాణానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎంపీ నిధుల నుండి రూ.25 లక్షలు మంజూరుపత్రం స్థానిక చర్చి పెద్దమనుషులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు సమన్యాయం జరుగుతుందన్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రామాపురంలోని స్థానిక వైసీపీ నాయకులు గ్రామ పెద్దలు నన్ను కలిసి చర్చి విషయమై చర్చించారన్నారు. అనంతరం రామాపురం వైసీపీ నాయకుడు యాకోబు కుమారుడు, జడ్పీ వైస్ చైర్మన్ జేస్తాది శారద తమ్ముడు కళ్యాణ్ కుమార్ పవిత్ర ల వివాహానికి ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి,ఖాజా మొద్దీన్, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# జగనన్న విడిచిన "బాణం" కాంగ్రెస్ గూటికి చేరింది

**- పార్టీలో జోష్ నింపేందుకే షర్మిలమ్మ కసరత్తు**

**-ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వ్యూహం ఫలిస్తుందా....**

**-పాత నాయకులు, నేతలపైనే ఆశలు..**

**కడప మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో ఏపీలో కాంగ్రెస్ పార్టీ చితకలబడింది. పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ఢిల్లీ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. తీరా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు ఏపీ పార్టీ పగ్గాలు అప్పజెప్పేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కడప నగరంలో షర్మిలమ్మ పేరుతో బ్యానర్లు ఏర్పాటుచేసి అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తొందరలోనే ఎన్నికలు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిలమ్మ చర్మిష ఎంతవరకు ప్రభావం చూపుతుంది అనేది ప్రజల్లో ఆసక్తికరంగా చర్చ నడుస్తోంది గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా తన అన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు బహిరంగ సభల్లో తాను జగనన్న విడిచిన బాణాన్ని అంటూ షర్మిలమ్మ చేసిన ప్రసంగాలు అప్పట్లో మిగతా 2లో



# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఏపి అగ్రగామి

**- పండుగ వాతావరణంలో పెరిగిన పెన్షన్లు పంపిణీ**

**- మేనిఫెస్టోలో హామీలను వందశాతం అమలు చేసిన సీఎం జగన్**

**- మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పుట్టిన బిడ్డ నుంచి పండు ముదసలి వరకు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని,ప్రజలందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్,ఎమ్మెల్యే నవాజ్ భాష తెలిపారు. మదనపల్లి జడ్పీ హైస్కూల్లో వైయస్సార్ పెన్షన్ కానుక కింద పెంచిన పింఛన్లను మరియు కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ పేద అట్టడుగు వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. జనవరి 1 నుంచి రూ.3 వేలకు పెంచిన పింఛన్లను అర్హులకు పంపిణీ చేస్తున్నాం. ఒక్క మదనపల్లి మండలం మున్సిపల్ గ్రామీణ ప్రాంతంలో దాదాపు 25 వేల మందికిపైగా అవ్వ తాతలు, వితంతువులు,వికలాంగులకు రూ.3 వేలకు పెంచిన పింఛన్ అందజేయడం జరుగుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ లబ్ధి అందుతోందన్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా 90 శాతం పథకాలు సచివాలయ ద్వారా అమలవుతున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష మిగతా 2లో



వివరాలు 3లో

## మహిళ సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి

## రెండు నెలల నుండి అందని ఉపాధి హామీ కూలి



వివరాలు 4లో



## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

## అందమైన చేతిరాతగాల విద్యార్థులకు అవార్డుల ప్రధానం



**కాశినాయన, మేజర్ న్యూస్:** కాశినాయన మండలం పిట్టిగుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో ప్రతి విద్యార్థికి అందమైన చేతిరాత అవసరంఅని విద్యార్థిని విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ ఇచ్చి విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసే విధంగా మరెన్నో మంచి మంచి కార్యక్రమాలను అమలు పరుస్తూ అందమైన చేతిరాత గల విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో మెరిట్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.చేతిరాత విద్యార్థి యొక్క తలరాతలను మారుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు వివి నారాయణ రమణారెడ్డి,నారాయణరెడ్డి అరుణ చేతిరాత నిపుణులు మల్లేశ్వర రెడ్డి పాల్గొని విద్యార్థుల మంచి భవిష్యత్తుకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటామని ఉపాధ్యాయ బృందం మరొక్కసారి నిరూపించుకున్నారు.

## దుపట్లు పంపిణీ



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** కడప నగర పరిధిలోని రోడ్లపై ఉన్నటువంటి అభాగ్యులకు, అనాధలకు ప్రోజెక్ ఆలంబన పేరుతో చేయుతనందిస్తున జే.బీ వీ.ఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ, ముక్తుడినయమని వారి జన్మదినం సందర్భంగా తమ వంతు సహకారం అందించడంలో బాగంగ రోడ్ల పై ఉన్నవారికి ప్రాజెక్ట్ ఆలంబనతో దుపట్లు పంపిణి కార్యక్రమం చేశామని, సామాజిక సేవా కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్కరిని జిల్లా యువజన అధికారి ప్రోత్సహించడం అభినందనీయమని అనీ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ మరియు జే.బీ.వీ.ఎస్ ది ప్రిజర్వర్ సేవాసమితి వ్యవస్థాపకుడైన అశోక్ అన్నారు. అనంతరం సంస్థ సభ్యురాలు సిరి చందన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఆలంబనలో భాగంగా నిరాశేయులు, అభాగ్యులు, అవసరంలో ఉన్నవారికి వారికి తమవంతు సహకారాన్ని అందజేయబోతున్నామని అందులో భాగంగానే నెహ్రూ యువ కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ డిస్టిక్ యూత్ ఆఫీసర్ మణికంఠ పుట్టినరోజుని చేసామని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ అండ్ సమస్త సభ్యులు అశోక్, జోష్ కుమార్, నారాయణ, ప్రవలిక, నీరజమని, జేపీ, సంజయ్, సోలమన్, మునివర్ధాన్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు అనంతలో ఉయ్యాలవాడ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కు ప్రతి రెడ్డి బిడ్డ హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 7వ తేదీన ఆదివారం అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైయస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,ఎపి రెడ్డి సంఘం రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము వెంకటేశ్వర రెడ్డి లు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులో రెడ్డి సోదరులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లె నాగిరెడ్డి, కోట శివశంకర్ రెడ్డి, బి.రామగోపాల్ రెడ్డి, డి.సుబ్బారెడ్డి,బి. కిరణ్ కుమార్ రెడ్డి,అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బి.కొండారెడ్డి, నారుపల్లె లక్ష్మినారాయణ రెడ్డి,రవీంద్రారెడ్డి తదితరులను కలిసి ఆహ్వానించినట్లు వారు తెలిపారు . కావున జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున రెడ్డి బంధువులు,రెడ్డి ఆత్మీయులు, రెడ్డి సంఘం సభ్యులు అందరూ ఉదయం 9 గంటల కల్లా అనంతపురం పట్టణానికి చేరుకోవాలని జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధ్యాపకుల కృషి ఎనలేనిదని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం కళాశాలలో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) కాలమానిని సంఘ నాయకుల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) జిల్లా కార్యదర్శి డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ అధ్యాపకుల వేతన సవరణ సాధనలోనూ, కెరీర్ అడ్వాన్స్ స్కీం( సి.ఏ.ఎస్) అధ్యాపకులకు అమలుపరచడంలోనూ అదేవిధంగా అధ్యాపకులకు సంబంధించిన



వివిధ రకాల సర్వీస్ సమస్యలను పరిష్కరించడంలోనూ జి.సి.టి.ఏ ప్రధాన పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి డాక్టర్ పి రామకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ ఎం వి సురేష్ బాబు, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, మహేష్, రవి శేఖర్, కల్పన, అనిత, అప్పలనాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, వెంకటసుబ్బయ్య, డాక్టర్ వసీవుల్లా, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా

**అట్లూరు, మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధా అన్నారు. పెన్షన్ల పెంపు ఉత్సవాల్లో భాగంగా అట్లూరు ఎంపీడీవో కార్యాలయం స్త్రీ శక్తి భవనం నందు పెంచిన పెన్షన్లు కార్యక్రమం ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ ఎల్లమ్మ ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్ కానుక మూడు వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అవ్వతాతలకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక ఆసరాగా నిలుస్తుందన్నారు అన్నారు. 3000 రూపాయల పెన్షన్ అందించడం దేశచరిత్రలో ఒక్క జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెంచిన 3000 రూపాయలు పెన్షన్ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ ,ఏవో బాబు, అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముదమాల ప్రభాకర్ రెడ్డి, అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, బ్రహ్మానంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి అందూరి రామకృష్ణారెడ్డి,వరికుంట సర్పంచ్ రమణ, కామసముద్రం సర్పంచ్ ఆర్ వెంకటసుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి పొత్తపి.నరసింహ, ఉత్పత్తి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న విడిచిన "బాణం" కాంగ్రెస్ గూటికి చేరింది

**(మొదటి పేజీ తరువాయి)**ఆ పార్టీలో జోష్ ను నింపాయి ఆ తర్వాత ఆ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి తో షర్మిలమ్మ ఎడముఖం పెడముఖంగా ఉంటున్నారని వార్తలు బయటకు వచ్చాయి తెలంగాణ రాష్ట్రంలో సొంత పార్టీ ద్వారా షర్మిలమ్మ ప్రజల్లోకి వెళ్లారు ఆ రాష్ట్రంలో ఈ మధ్యకాలం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ముమ్మర ప్రచారం జరిగింది అక్కడ ఎన్నికలు కూడా ముగిసిపోయాయి సోనియా గాంధీ రాహుల్ నేతృత్వంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లోకి షర్మిలమ్మ ద్వారా వచ్చే ఎన్నికల్లో గట్టి పోటీని ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు ఇప్పటికే పార్టీ టికెట్ రాదని రుఢీ చేసుకున్న అసంతృప్తులు, పాత కాంగ్రెస్ పార్టీ నేతలు షర్మిలమ్మ బాటలోనే నడవాలి అనుకున్నట్లుగా జోరుగా ప్రచారం సాగుతోంది ప్రస్తుతం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఏఐసిసి మీడియా చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి ఆపార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్రను పోషిస్తున్నారు.

అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలతో కలిసి పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు కడప జిల్లా పులివెందులకు చెందిన వైయస్ షర్మిలమ్మ వచ్చే ఎన్నికలకు ఇక్కడి నుంచే సమర శంఖం పూరియానున్నరా అనేచర్చ జరుగుతోంది ప్రస్తుత ముఖ్య మంత్రి జిల్లాకు చెందిన జగన్ మోహన్‌రెడ్డికి ధీటుగా ఎదుర్కొనేందుకు టిడిపి పార్టీ నాయకులు ఇక్కడ ఎక్కువ స్థానాలు గెలుచుకునేందుకు పూర్తి కసరత్తులో ఉన్నారు. జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో టిడిపి పార్టీ అభ్యర్థుల ప్రకటించడంలో ఆచితూచి అడుగులేస్తున్నట్లు తెలుస్తోంది అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కూడా అభ్యర్థుల విషయంలో మార్పులు చేర్పులు చేస్తున్నట్లుగా ప్రచారంసాగుతోంది షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో అన్న చెల్లెల మధ్య ఎలాంటి పోటీ నడుస్తుందో అని కడప జిల్లాలో రాజకీయాలు ఆసక్తికరంగా మారనున్నాయి

## దేశంలో ఏపీ అగ్రగామి

**(మొదటి పేజీ తరువాయి)**జగనన్నకు చెబుదాం కార్యక్రమాల అమలు కొరకు జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లడం జరిగిందన్నారు.ఇందులో వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తించడంతోపాటు దాదాపు 2.50 లక్షల ఇళ్లకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసి,మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటను వందశాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు.సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే చరిత్ర సృష్టించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వాలు మాటలకే పరిమితంగా ఉండేవి.మేనిఫెస్టోలో చెప్పినవి చెప్పనివి కూడా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్.చెప్పిన మాట ప్రకారం 3 వేలకు పెంచిన పెన్షన్ను అవ్వాతాతలు,వితంతువులు, వికలాంగులకు అందిస్తున్నాం.ప్రతి పేదవాడి జీవితాల్లో ముఖ్యమంత్రి వెలుగులు నింపారన్నారు.గడపగడపకు వెళ్లి ప్రజల కష్టాలు తెలుసుకొని సంక్షేమ పథకాలు అందజేశాం.గత 40 ఏళ్లలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా ప్రజలకు సుపరిపాలనతో పాటు పారదర్శకంగా లంచాలు,సిఫారసులకు తావు లేకుండా నేరుగా ముఖ్యమంత్రి జమ చేశారన్నారు.మదనపల్లి మున్సిపాలిటీలో 15 వేల మందికి ఇళ్లు ఇవ్వడం జరిగింది.ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మంజూరు చేశారు.అలాగే దాదాపు నాలుగు,ఐదు లక్షల విలువ చేసే ఇంటి స్థలం ఇచ్చాం.పేద ప్రజల పక్షాన అండగా నిలబడుతున్న ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వాదం అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం వైయస్సార్ పెన్షన్ కానుక కింద మదనపల్లి పట్టణ పరిధిలోని 11304 మంది లబ్ధిదారులకు రూ.3,41,80,000లు,గ్రామీణ ప్రాంతంలోని 14166 మంది లబ్ధిదారులకు రూ.4.12కోట్ల విలువైన మెగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ షమీం అస్లాం,చిన్న మధ్యతరహా పరిశ్రమల స్టేట్ డైరెక్టర్ ఆనంద పార్థసారధి,మున్సిపల్ వైస్ చైర్మన్లు జింకా చలపతి,నూర్ ఆజాం,ఎంపీపీ చంద్ర రెడ్డమ్మ,ఆర్డీవో మురళి,డిఆర్డిఏ పిడి సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ ప్రమీల,తహసిల్దారు మహబూబ్ చాంద్,ఎంపీడీఓ భాను ప్రసాద్,జేసిఎస్ కన్వీనర్లు అనంత మునిశేఖర్, బాబాజాన్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, ఎస్.వి.రమణ, వెంకట శివారెడ్డి,రామిశెట్టి శివయ్య,రహీం,సుగుణ ఆంజనేయులు, సరిత బాలగంగాధర్ రెడ్డి,వసీం,రహీం,రఫీక్ అహ్మద్,సచివాలయ సిబ్బంది,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సమీక్ష సమావేశం

**పులివెందుల మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పనులపై డ్వామా పీడీ యదుభూషణ్ రెడ్డి తో కలిసి ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఉపాధి పని దినాలు, చేయబోయే పనుల వివరాల గురించి ఓఎస్డి అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం చేపట్టే ఉపాధిపనులు, వాటివల్లకలిగే ప్రయోజనాల గురించి వివరించారు. చక్రాయపేట సురభి నాటకానికి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందని అలాంటి కళారూపాన్ని పట్టణంలోని రాణి తోపు( ఫారెస్ట్ రివర్ ఫ్రంట్)లో ఈనెల 13 నుంచి 18 వరకు ప్రదర్శించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కళారూపాలకు ఆదరణ తగ్గినా కళారాధకుల హృదయాల్లో వీటికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నేటి తరానికి సురభి నాటక రంగం గురించి పెద్దగా తెలియకపోవచ్చు అన్నారు.విద్యార్థులు, నేటి యువత సురభి నాటక ప్రదర్శనలను తిలకించి నాటి వైభవం గురించి తెలుసుకోవచ్చున్నారు. కళారూపాలకు ఆదరణ తగ్గుతున్న క్రమంలో కళాకారులను ప్రోత్సహించే నేపథ్యంలో వీటిని ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పని తీరుపై సమీక్ష



**కమలాపురం మేజర్ న్యూస్:**మండల పరిధిలో నూతనంగా నిర్మించిన 30పడకల సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ఈ మధ్యకాలంలో పలు విమర్శలు వస్తున్న తరుణంలో రాష్ట్రహార్టీ కల్చర్ ప్రభుత్వ సలహాదారు సంబ టూరు ప్రసాద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్.సి.పుల్లారెడ్డిలు ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భముగా సంబటూరు ప్రసాద్ రెడ్డి ప్రభుత్వ వైద్యులను సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా, స్వయానా జగన్ మోహన్ రెడ్డి మేనమామ ప్రాతినిధ్యం వహిస్తున్న కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి నియోజక వర్గ కేంద్రంలో పాత ఆసుపత్రి స్థానంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగిందని, అలాంటిది ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నట్లు మాదృష్టికి వచ్చిందని, ఇక్కడికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రైతులు, రోగులు, ముఖ్యంగా వృద్దులు సరైన వైద్యం అందక వెనుతిరిగి వెళ్ళే పరిస్థితి ఉందని అలా వెళ్లకూడదని, ఈ మొదటి సమావేశం సందర్భముగా సూచించారు. గతంలో జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకోవాలని, లేని యెడల ఈవిషయం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రభుత్వ వైద్యులు డా.వేంకటసునీల్ కుమార్, డా.శిరీష (గైనకాలజిస్ట్), డా.శిల్ప (ఎ.ఎన్. ఈ), డా.హతియా ఖానం (జెనరల్),డా.పవన్ కుమార్(పి.ఈ.ఎ), డా.తేజస్వి సింధియా (జి.ఎం),మెడికల్ ఆఫీసర్ డా.రామ్ గోపాల్(ఎన్.బి.ఎస్. యు) డా.కవిత (డి.ఎ.ఎస్) స్టాప్ నర్స్ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర నోడల్ అధికారి ఎం.శ్రీనివాస్- ఆరోగ్య సురక్ష కార్యక్రమం పర్యవేక్షణ..**



**వేంపల్లె మేజర్ న్యూస్:**జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర నోడల్ అధికారి ఎం.శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం ఇడుపులపాయ నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో వివిధ రకాల సమస్యలకు సంబంధించి వైద్యసేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు, డిప్యూటీ అధికారి డాక్టర్ ఖాజా మొయినుద్దీన్, పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం వైసీపీ తోనే సాధ్యం




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమం జరగాలంటే వైసీపీ హయాంలోనే సాధ్యమని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 38,40 వార్డులలో వారి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డులలో వైసీపీ హయాంలో జరిగిన సంక్షేమాన్ని గురించి వివరించారు. రానున్న ఎన్నికలలో తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ ఏసిపి మునిరత్నం, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సెక్టోరియల్ అధికారి

**ముద్దనూరు మేజర్ న్యూస్:**మండలంలోని జనరల్ ఎలక్షన్స్‌రూట్ నెంబర్ 24కు సంబంధించిన మండల వ్యవసాయ అధికారి మరియు సెక్టోరియల్ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి కె.తిమ్మాపురం, రాజుగురువాయపల్లె గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ బూతులను పరిశీలించి,తనిఖీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయా పోలింగు స్టేషన్ నెంబర్లు సక్రమంగా ఉన్నాయా,అలాగే పోలింగ్ స్టేషన్ లో కనీస వసతులు అనగా గాలి,వెలుతురు,అలాగే కరెంటు,ఫ్యాన్లు,పవర్ సప్లై సాకేట్లు, టాయిలెట్లు,నీటి వసతి, అలాగే వికలాంగులు, వృద్ధులు,గల ఓటర్లు వచ్చినప్పుడు ఎక్కేందుకు అనుకూలమైన ర్యాంపులు,అలాగే పోలింగ్ స్టేషన్ లో పోలింగ్ బూతు లు ఏర్పాటుకు కావాల్సిన ఫర్నిచర్, అలాగే రూట్ మ్యాపు మొదలగు అంశాల గురించి ఆయా పోలింగ్ భూతుల బియల్ ఓ లు మరియు గ్రామ విఆర్ఓలతో కలసి పరిశీలించినారు.ముక్యముగా ఓటర్లు వచ్చినప్పుడు వారికి కావాల్సిన కనీస వసతులు మొదలగు వాటి గురించి ఎక్కడా అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎక్కడైనా వసతులు సరిగా లేకుంటే వాటిని పరిశీలించి,వాటిని మరమ్మతులు చేయిస్తామని అలాగే ఆయా గ్రామాల్లో గతములో ఎలక్షన్ సమయములో ఎక్కడైనా సమస్యలు జరిగాయా,లేక సమస్యలు ఏమైనా వస్తాయా అని తెలుసుకున్నట్లు తెలిపారు.



# మహిళ సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మహిళా సంఘ సభ్యులు సద్విని చేసుకోవాలని ఏపీఎంలు గురుకుమారు మరియు వెంకటసుబ్బయ్య తెలియజేశారు స్థానిక జమ్మలమడుగు మండల సమాఖ్యలో శుక్రవారం ఉదయం లకుపతి దీ ది మహిళలను లక్షాధికారి చేయడమే లక్ష్యంగా అనే పథకం పైన గ్రామస్థాయిలో గల వివోఏలకు మరియు మండల సమాఖ్య పాదాధికారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపిఎం మాట్లాడుతూ మహిళలను లక్షాధికారి చేయాలన్న సంకల్పముతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎన్నో రుణాలను అందజేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం లక్పతి దీదీ అనే పథకాన్ని ప్రవేశపెట్టింది ఇందులో మహిళా సంఘం లోని ప్రతి ఒక్కరిని లక్షాధికారి చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్షణం సంఘంలో ప్రతి సభ్యురాలు కనీసం రెండు నుంచి మూడు జీవనోపాదులు కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని అందుకు అవసరమైన శిక్షణలో నిధులను మహిళా గ్రామ సమాఖ్యల ద్వారా సమకూర్చుకొని పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకో నేల ఈ యొక్క అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ పథకాలను అయినా పీఎం ఈజిపి, పిఎం ఎఫ్ఎం ఈ,కూడా సంఘ సభ్యులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రతి మహిళ లక్షాధికారి కావాలనే లక్ష్యంగా గ్రామస్థాయిలో శిక్షణలు కానీ అవగాహన సదస్సులు గానీ జరపడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటసుబ్బయ్య మండల సమాఖ్య కార్యదర్శి వరలక్ష్మి సీసీలు రమేషు కంబయ్య రాజేశ్వరి ఎల్ సి ఆదిశేషు అకౌంటెంట్ సుజాత మండలంలోని వివోఏలు అందరూ పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

**- వైయస్ మదన్ మోహన్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** 1809లో ఫ్రాన్స్ దేశంలోని ప్యారిస్ సమీపంలో ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన లూయిస్ బ్రెయిలీ, తనచిన్నవయసులోనే రెండుకళ్ళను కోల్పోయినప్పటికీ, తన అసాధారణ ప్రతిభాపాటవాలతో, నిరంతర కృషితో ఆరుచుక్కల స్పర్శతో కూడిన ప్రత్యేక లిపిని కనుగొని, తానుచీకటిలో ఉండికూడా తనతోటి అంధులకు వెలుగులు ప్రసాదించేందుకు, అహర్నిశలు కృషిచేసి, తాను క్రొవ్వొత్తిలా కరిగిపోతూ, చూపులేనివారికి వెలుగులు చూపారని, వైకల్యం శరీరఅవయవాలకే గాని, మనసుకుకాదని, బ్రెయిలీని స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని వైఎస్ఆర్సిపి నేత వైయస్ మదన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అంధులలిపి ప్రదాత లూయి బ్రెయిలీ 215వ జయంత్యోత్సవాలలో భాగంగా పులివెందులపట్టణం ముద్దనూరు రోడ్డులో ఉన్న వికలాంగుల కమ్యూనిటీభవనంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోలాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైఎస్ మధురెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కోలాప్రసాద్ లతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కోలా ప్రసాద్ ఆర్థిక సాయంతో సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 దివ్యాంగుల కుటుంబాలకు ఆయన పంపిణీ చేశారు. అంతకుమునుపు దివ్యాంగుల మధ్య బ్రెయిలీ జన్మదినోత్సవ కేకు కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, కోలాయువసేన సభ్యులు వైయస్ మధు, చిన్నప్ప, ఫాదర్ మృత్యుంజయం, కోలాప్రసాద్ లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో దైవసేవకులకు, అనాధలకు, దివ్యాంగులకు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న కోలాప్రసాద్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, షుకూర్, కోలా యువసేన సభ్యులు ఎల్ ప్రదీప్, తరుణ్, లాజరస్, సోను, ఎం ప్రదీప్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఆర్థిక బీభత్సం

**-మౌలిక సదుపాయాల కల్పనలో అధమం : పోతుగుంట రమేష్ నాయుడు**



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** బిజెపి రాజంపేట పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భౌగోళికంగా పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలం కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరు ప్రతికూలం కారణంగా జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పాలన నిర్ణయాలు తీరు కారణంగా రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు లేవు యువతకు ఉపాధి లేకుండా పోయింది ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లింపు కారణంగా ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అయినారు మీరు బడ్జెట్ లో ఏమో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 1, 02,700 కోట్ల కేటాయించి అందులో 60 వేల కోట్లు పైగా కోత విధించారు అలాగే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు బడ్జెట్లో 35 వేల కోట్ల రూపాయల కేటాయించి అందులో 18 వేల కోట్ల రూపాయల పైగా కోత విధించారు అంటే మొత్తం బడ్జెట్ కేటాయింపులు 1.62 లక్షల కోట్లలో 84 వేల కోట్ల రూపాయల కోతలు విధించిన ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది వీరికి బీసీ ఎస్టీ ఎస్టీ ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తున్నది అలాగే రాష్ట్రంలో చూస్తే ఆర్థిక బీభత్సం అదుపు పొదుపు లేకుండా ఉన్నది మొత్తం రాష్ట్రంలో అధికారిక అనధికారిక మరియు పెండింగ్ బిల్లులు కలుపుకొని రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పులు వైపు చేర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ గారు పనిచేస్తున్నారు. పాలన వైఫల్యం వల్ల రాష్ట్రంలో ప్రతి పౌరుని నెత్తిన పైన సగటున రెండు లక్షల 50 వేల రూపాయలు అప్పు భారం పడింది మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం పూర్తిగా విఫలమైంది రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారులను కేంద్రం అద్భుతంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి మరియు పంచాయతీల రహదారుల మొత్తం గుంతల మయం నిర్వహణ లోపం వల్ల గ్రామీణ ప్రాంతంలో మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో పట్టణ రహదారుల్లో ప్రయాణం ప్రజలకు ప్రాణ సంఘటనగా మారింది గడిచిన నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు రహదారుల మరమ్మతుకు సమీక్షలతోనే కాలం వెళ్లబుచ్చారు కానీ కారక్షేత్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు రాష్ట్రంలో రహదారులు గుంతల మయం అయి ఉంది. పంచాయతీల హక్కుల హననం చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి చెల్లుతుంది గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు వీటి పరిపుష్టికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం సిఫారసు మేరకు నేరుగా పంచాయతీలకు నిధులు ఇస్తుంటే ఇప్పటివరకు దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయలు మేరా రాష్ట్రంలో స్థానిక సంస్థలకు నిధులు కేంద్రం ఇస్తే వాటన్నిటిని దారి మళ్లించడం దారుణం గ్రామసపరిపాలన నిర్వీర్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ను నాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్ గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ రైల్వే కోడూరు అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**-జె.సి. జి.గణేష్ కుమార్..**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చే లక్ష్యంతో.. ప్రజలకు సంతృప్త స్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి అర్హులై ఉండి పలు కారణాలతో సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విసి ద్వారా బటన్‌నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జేసీ గణేష్ కుమార్ తోపాటు పలు సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం అర్హులైఉండి పలుకారణాలతో సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వివిధ పథకాలకు చెందిన 3,621 మంది లబ్దిదారులకు ప్రభుత్వం విడుదల చేసిన రూ.5,34,89,971 లకు సంబంధించిన మెగా చెక్కును జేసీ గణేష్ కుమార్ అధికారులతో కలిసి అందజేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జిల్లాలో సంతృప్త స్థాయిలో అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. అర్హులై ఉండి పలు కారణాలతో సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారికి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిఆర్డీఏ, ఆనంద్ నాయక్, సంబందిత సంక్షేమ శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు హాజరయ్యారు.

# రెండు నెలల నుండి అందని ఉపాధి హామీ కూలి



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు పని కల్పించడానికి ప్రయత్నాలు చేస్తూ పని కల్పిస్తూ ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పేదవారి ఆకలి కేకలు తీర్చడానికి పథకం ప్రవేశపెట్టి అనేక కుటుంబాలలో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ కి నేడు పుట్టెడు కష్టాలు వచ్చాయి. ఉపాధి హామీ కూలీలకు దాదాపు రెండు నెలల నుంచి కూలీలు రాక రేపు వచ్చే సంక్రాంతి పండగ ఎలా చేసుకోవాలో అర్థం కాక ఉపాధి హామీ కూలీల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. వేరే పనులకు వెళ్లక ఉపాధి హామీ పనికి వెళ్తే తమ సమస్యల తీరుతాయి అనుకున్న కూలీలకు శరఘాతంలో వారి పాలిట శాపంగా మారింది ఎక్కడ సమస్య ఉందో సమస్య ఎవరి పరిష్కరిస్తారు నిధులు ఎప్పుడు వస్తాయో తమ కోరికలు ఎప్పుడు తీరుతాయో మేము పండగ ఎలా చేసుకోవాలో అని వారు పడుతున్న మనోవేదన వర్ణాతీతము. మండల ఉపాధి హామీ ఉన్నతాధికారులను వివరణ అడగగా తమ చేతిలో ఏమీ లేదని తమ్ముడుఅని తెలియజేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఉపాధి హామీ కూలీల సమస్యలు తీరాలని తక్షణమే ఉపాధి హామీ అధికారులు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలి న్యాయం కోసం ఎదురుచూద్దాం తప్ప ఉపాధి హామీ కూలీలు చేసేది ఏమీ లేక బిక్కు బిక్కుమంటూ జీవితాన్ని గడుపుతున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి రావలసిన బకాయిలు చెల్లించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు

# ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని పిటిఎం రోడ్ మరియు వినాయక నగర్ లో శుక్రవారం ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయోధ్య రామ క్షేత్ర ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరం ప్రతిష్ట ఉత్సవాలు ఈ నెల 22న నిర్వహించనున్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, శ్రీరాముడి ఫొటోలు, ఆహ్వాన పత్రికలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో ములకలచెరువు చెందిన అయోధ్య శ్రీరామ మందిర ఉత్సవ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి శ్రీరాముడి ఫొటో, అక్షింతలు ఇంటింటికి వెళ్లి కమిటీ సభ్యులు అందించారు. ప్రతి ఇంట ఈనెల 22వ తేదీన ఇంటి ముందు 5 దీపాలు వెలిగించి రామ కీర్తనలు ఆలపించాలని తెలియజేశారు. కార్యక్రమంలో జి రామచంద్ర,ప్రభాకర్, శ్రీనివాసులు రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, వెంకటరమణ,విద్యాసాగర్, రమణ,గోవిందు, వెంకటనారాయణ, లక్ష్మీదేవి, భజన బృందాలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకే బాలోత్సవం

**-జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి**

**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** శుక్రవారం నాడు కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ మరియాపురం నందు కడప బాలోత్సవం ప్రథమ పిల్లల పండగ కార్యక్రమాన్ని బాలోస్తవం కమిటీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిపారు కమిటీ అధ్యక్షులు జి. గోపాల్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పరిశ్రమల శాఖ మరియు ఉపాధ్యక్షులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ రాహుల్ మరియు కార్యదర్శి బి లక్ష్మీ రాజా ఉపాధ్యాయ నాయకులు వారి ఆధ్వర్యంలో మొదటి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నిమిడీ కృత సామర్థ్యాలను వెలికి తీయడానికి కడప బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు అదేవిధంగా 43 రకాల యాక్టివిటీస్ తోటి అకాడమిక్ మరియు నాన్ అకాడెమీక్ ముఖ్యంగా జానపద నృత్యం ఏకపాత్రాభినయం లఘు నాటిక శాస్త్రీయ నృత్యం దేశభక్తి గీతాలాపన మరియు వ్యాసరచన పోటీలు లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసము మరియు కాంపిటీటివ్ స్పిరిట్ను కలిగించే రీతిలో ఈ కార్యక్రమానికి నాంది బలికామన్నారు అదేవిధంగా కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ కడప బాలోత్సవం వేదికగా విద్యార్థులకు నైతిక విలువలు మరియు క్రమశిక్షణ పెంచే దిశగా సమాజంలో ఉన్నత స్థానం కోసం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా బాలోత్సవం కార్యక్రమాన్ని రూపొందించామని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సూచించారు అదేవిధంగా ఉపాధ్యాయులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు గొప్ప స్థానంలో చేరుకోవడానికి మార్కులే ప్రామాణికం కాదు కృషి పట్టుదల తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు



ఆసక్తి ఉన్న కోర్సులు ఎంపిక చేసుకొని ఉన్నత స్థానం కోసం ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం జ్ఞానంతో పాటు లోకజ్ఞానం మరియు భక్తి భావాలు మిన్నగా ఉన్నప్పుడే నేటి విద్యార్థులు రేపటి భావితర పౌరులుగా మరియు సమాజ నిర్దేశకులుగా ఉన్నత స్థానంలో స్థిరపడతారని ఆయన తెలిపారు చదువుతోపాటు ఆటలు పాటలు మాటలలో మంచి నైపుణ్యం పొందాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ఉన్నత స్థానం కోసం ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని అందుకు ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా విజయం సాధిస్తారని విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి వై రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో బాల బాలికల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు అదేవిధంగా విద్యార్థులకు తో పాటు మిగతా కో కర్బ్యులర్ యాక్టివిటీస్ ఉండాలన్నారు. ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితర పౌరులు మరియు బాల బాలికలు చదువు పైన ఆసక్తి చూపాలని ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని ఉన్నత లక్ష్యం తోటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరియు కడప బాలోత్సవం కార్యక్రమాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు బాల ఎల్లారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి నాగ మునిరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2000 నుండి రూ.3000 వరకు పెన్షన్ పెంచిన ఘనత జగన్ దే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** 2000 రూపాయల నుండి 3000 రూపాయల వరకు పెన్షన్ పెంచిన ఘనత సీఎం జగన్ దే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నా రోడ్డు నందు, రిషి అపార్ట్మెంట్ వద్ద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 3000 రూపాయల ఫించన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు పెన్షన్ పెంచిన ఘనత దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. రాష్ట్రంలోని అవ్వ తాతలకు పింఛన్ దారులకు విడతలవారీగా పింఛన్ పెంపు చేస్తానని నాడు మాట ఇచ్చి నేడు నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. అవ్వ తాతలకు అన్నం పెట్టాలంటే కుటుంబ సభ్యులే బాధపడేవారని పెన్షన్ పెంచిన తర్వాత అవ్వ తాతలు కడుపునిండా అన్నం తింటున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్ దారులు పెన్షన్ తీసుకోవాలంటే ఉదయం పుకాసి నుంచి పెన్షన్ కోసం కాపు కాసేవారని, పెన్షన్ కోసం కావు ఒక వృద్ధుడు నీరు లేక మృతి చెందిన సంఘటన కూడా గత ప్ర భుత్వంలో చోటుచేసుకుందన్నారు. అవ్వ తాతల బాధలు చూడలేక వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటర్ ద్వారా ఒకటవతేదీ కోడి కూయక ముందే పెన్షన్ దారులకు ఇంటి ముంగిట చేరువేర్చిన ఘనత ముఖ్యమంత్రిగా అన్నారు. జరగబోయే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, 14 వ వార్డు కౌన్సిలర్ జిలాన్, 15వ వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, 16వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, 19వ వార్డు ఇంచార్జ్ చాను, కో ఆప్షన్ మల్లికార్జున యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, సచివాలయ సిబ్బంది వాలంటరీలు మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు మహిళ నాయకురాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చిన్నమండెం మేజర్‌న్యూస్:** చిన్నమండెం మండలంలో పేదల సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నమండెం లో పండుగ వాతావరణం లో జరిగిన చిన్నమండెం మండల పెన్షన్ల పెంపు మరియు నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకున్నారన్నారు నెలకు పెన్షన్ల క్రింద రాయచోటి నియోజక వర్గ పరిధిలో రూ 13 కోట్లు, సంవత్సరానికి రూ 150 కోట్లు, నాలుగన్నరేళ్ల లో సుమారు రూ700 కోట్ల నిధులను పెన్షన్ల రూపంలో అందించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయి సమయంలో రాష్ట్రంలో 39 లక్షల పెన్షన్లకు రూ 400 కోట్లను మాత్రమే అందించారని ఆయన గుర్తుచేశారు. గతంలో కొత్త పెన్షన్ రావాలంటే ఒకరు చనిపోతేనే మంజూరు చేసేవారు. గతంలో కొత్త పెన్షన్ మంజూరు కావాలంటే ఎవరైనా చనిపోతేనే వచ్చేదన్నారు. జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాను పల్లెలకు వెళ్లినప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు



గోవర్ధన్ రెడ్డి, వైస్ యం.పి.పి ఎజాస్ అలీ ఖాన్,సర్పంచ్ నజీర్ అహమ్మద్,కోఅప్షన్ నెంబర్ గౌష్ సాబ్ ,జేసీ యస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, ఎంపీటీసీలు రమేష్, శ్యామ్, వెంకటప్ప నాయుడు, రెడ్డెప్ప, శ్రీరాములు, రమణ, గంగులయ్య, సర్పంచులు ముసల్ రెడ్డి,లోకేశ్వర్ రెడ్డి,లక్ష్మీ రెడ్డి,జగన్నాద్ రెడ్డి అఫ్రోజ్,దామోదర్,కళ్ళు రమణ ఉపసర్పంచులు పెద్ద రెడ్డెప్ప రెడ్డి, సుదర్శన్ బాబు,అశోక్ రెడ్డి,వైఎస్సార్ సీపీ నాయకులు శేషా రెడ్డి,జయశంకర్ రెడ్డి,శివా రెడ్డి,గురివి రెడ్డి, బయ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, చంద్ర రెడ్డి, మహా మధు, ఫయాజ్, సాయి ఫిర్, బురన్ ఖాన్, సాధిక్,జహిర్, ఖదీర్, సజాద్, యహియా ఖాన్,సుగతుళ్ళ సారుల్లా,అజ్రు ,అంజన్ కుమార్, వెంకీ, సుధాకర్, భాస్కర్, రెడ్డి శేఖర్, కిరణ్,,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రెండవ దశకు చేరుకున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సచివాలయ స్థాయిలో గెలిచిన క్రీడాకారులకు మండల స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపిక...10 వ తేది నుంచి రెండవ దశ పోటీలు నిర్వహిస్తారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 03:00 గంటలకు స్థానిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ఆడుదాం ఆంధ్ర సంబంధించి సచివాలయం పరిధిలో జరిగిన ఆటలు ముగింపు దశ కు చేరుకున్న సందర్భంగా తదుపరి దశ కు ఎంపిక అయిన క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చం ద్రమౌళి, శానిటర్ ఇన్స్పెక్టర్ మురళి ల ఆధ్వ ర్యంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో యువతను ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్స హించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం మేరకు గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటల పండుగకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని రాష్ట్రంలో గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను వెలికి తీసి వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట పేరుతో భారీ కార్యక్రమ నిర్వహణకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

## పార్టీలోకి ఆహ్వానించిన రెడ్డప్ప గారి మాధవి, శ్రీనివాసులు రెడ్డి..



**కడప మేజర్‌న్యూస్ :** కడప నియోజకవర్గంలో టిడిపిలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాధవి, టిడిపి పొలిటికల్ సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు, అదేవిధంగా కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఆధ్వర్యంలో కడప నగరంలో గౌస్, షారుక్, సయ్యద్, శర్వంత్ రెడ్డి, సాయి,హేమంత్, యశ్వంత్, మౌలా, హబీబ్,పెద్ద ఎత్తున మహిళలు చేరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపార్టీలో చేరే వాళ్ళు ఇంకా ఉన్నారని తెలిపారు..

# ప్రజాశ్రేయస్సే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

## – మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రజాశ్రేయస్సే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని వైకాపా మండల కన్వీనర్, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇడుపులపాయలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రజలకు వైద్యసేవలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలన కంటే ఈ ప్రభుత్వ పాలన భేషుగ్గా ఉందని, అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రిగా కొనసాగా లంటూప్రజలఆకాంక్షి స్తున్నట్లు వెల్లడించారు.దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి రెండింతల శ్రద్ధతో, ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. అందులో భాగంగా ప్రజల వద్దకే వైద్యం అందేలా ప్రణాళికబద్ధమైన జగనన్న ఆరోగ్యసురక్షకార్యక్రమాన్ని శ్రీకారం చుట్టాం న్నారు.గ్రామీణప్రాంతాల్లోకూడా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరహా ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూజగనన్నఆరోగ్య సురక్షను సద్విని యోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివిజ సంపతి, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, ఏఓ సోమశేఖర్ రెడ్డి, జూ.అసిస్టెంట్ మల్లికార్జున, డాక్టర్లు పృథ్వీ, స్వాతిసాయి, సచివాలయ కార్యదర్శి శ్రీనివాసులు, కన్వీనర్ పోతిరెడ్డి శ్రావణ్, వైద్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ సాబ్ వల్లి కట్టను సందర్శించిన రెడ్డి సాహెబ్

## – కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలంలో ప్రఖ్యాతి గడించిన సయ్యద్ సాబ్ వల్లి కట్ట (నమాజ్ కట్ట)ను మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ శుక్రవారం సందర్శించారు.ఇందులో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అక్కడికి విచ్చేసిన పలువురు భక్తులతో ఆయన కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ వైకాపా పాలనతోప్రజలువిసిగిపోయారన్నారు.అన్నిరకాలధరలు అమాంతం పెరిగిపోవడంప్రజలజీవితాలుదుర్భరంగామారాయన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులుడాక్టర్ఎస్.కె.బాషా,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పి.ముబారక్ ఖాన్,మహబూబ్ పీర్,శరత్ కుమార్ రెడ్డి,సయ్యద్,మహమ్మద్ అలీ,అమీర్ జాన్,బయ్యారెడ్డి, ఈశ్వరమ్మ,బాబు, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మంజూరైన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని అవ్వా తాతలుకు, వితంతువులు,కు వికలాంగులకు రూ 3 వేలు పెన్షన్ ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్టం ఆంధ్ర రాష్ట్ర మని, ఈ ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు.శుక్రవారంరైల్వేకోడూరు తహ శీల్దార్ కార్యాలయలో ఒక పండుగ వాతావరణం లో రైల్వే కోడూరు మండల పెన్షన్ల పెంపు , నూత నంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట ప్రకారం నిలబెట్టుకున్నార న్నారు.రైల్వే కోడూరు మండలంలోనే సుమారు 11 వేలుకుపైగాపెన్షన్లు పంపిణీ అవుతున్నా యన్నారు. నెలకు పెన్షన్ల క్రింద రైల్వే కోడూరు మండల పరిధిలో రూ.10 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగు తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో కొత్త పెన్షన్‌మం జూరు కావాలంటే ఎవరైనా చనిపోతేనే వచ్చేదన్నారు.జగన్‌పాలనలోఅర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. గడపగడపకుమనప్రభుత్వంకార్యక్రమంలో భాగ ంగా తాను పల్లెలకు వెళ్లినప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నా యన్నారు.ఇప్పుడు పాలనకు చంద్రబాబు పాలనకు బేరీజు వేసుకుని ప్రజలు వైఎస్ జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రినిచూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అధికారమే పరమా వధిగా చంద్రబాబు కుళ్ళు కుతంత్రాలతో, దుష్టచ తుష్టయం తో పావులు కదుపుతున్నారన్నారు. పెన్షన్ లబ్ధిదారులకు నూతన సంవత్సర , ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అనంతరం లబ్ధిదారులకు పెన్షన్‌తోపాటుస్వీట్స్‌అందజేశారు. ఈ కార్యక్ర మంలోఉపమండలఅధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్లు వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, మందల నాగేంద్ర, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ కన్వీనర్ రమేష్, కో ఆప్షన్ సభ్యులు అన్వర్,ముస్లిం మైనార్టీ డైరెక్టర్ ముజీబ్,వీడియోజాషువా,సర్పంచులు ,ఎంపిటిసిలు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇస్మాయిల్



**రాయచోటి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్దమండెం మండలం కలిచర్ల గ్రామానికి చెందిన పీరాసాహెబ్ కుమారుడు ఎస్.ఇస్మాయిల్‌ను రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఉత్తర్వులు మేరకు డిసిసి అధ్యక్షుడు షేక్.అల్లాబకష్ శుక్రవారం నియమించారు.జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందుకున్న ఇస్మాయిల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన నన్ను గుర్తించడంతో ఈ పదవి లభించిందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాఈ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, డీసీసీ అధ్యక్షులు షేక్ అల్లాబకష్, లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే తనపై నమ్మకముతో ఇచ్చిన ఈ పదవికి ఎటువంటి విమర్శలు లేకుండా భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తాననిఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు సింగం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా సెక్రెటరీ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలోని 18వ వార్డు రామయ్య పల్లెలో పిఎఫ్‌సి నిధులు దాదాపు 3.17 కోట్ల రూపాయలతో 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి మరియు బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధా నూతనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ,ప్రజలకునాణ్యమైన విద్యుత్ అందించుటకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా నాణ్యమైన విద్యుత్ అందించు టయే లక్ష్యంగా నూతన సబ్ స్టేషన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రామాయ పల్లెలోని రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ క్లినిక్, విద్యుత్ సబ్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలకు దాదాపు రెండు ఎకరాల భూమిని కొండా ప్రసాద్ రెడ్డి ఉచితంగా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బద్వేల్ యువ నాయకులు ఆదిత్య రెడ్డి, పిఆర్ అండ్ఆర్‌డి ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సిఎం భాషా, చెన్ను రాజశేఖర్, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ రమణ, ఈ ఈ రామిరెడ్డి, డిఈనాయక్, ఏఈ మహేష్ వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సరస్వతిదేవిగా వాసవిమాతా

– విశేష పూజలు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేత



**వేంపల్లె మేజర్‌న్యూస్:** శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో సరస్వతీ దేవిగా వాసవిమాత భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాసం 3వ శుక్రవారాన్ని పురస్కరించుకుని అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర మాట్లాడుతూ మూలవిరాట్ అమ్మవారికి నిమ్మకాయలతో ప్రత్యేక అలంకరణ చేసి,పంచ,నక్షత్ర,కుంభహారతులు,ప్రాకారోత్సవంనిర్వహించినట్లు వివరించారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు రంగవల్లికలతో ముగ్గులు వేశారన్నారు. అమ్మవారిపాటలుపాడితమభక్తినిచాటారని,అనంతరంభక్తులకు తీర్థ ప్రసాదాలనుఅందజేశామన్నారు.కార్యక్రమంలోయువజనసంఘంఅధ్యక్షుడు జీ.హరి క్రిష్ణ, కళ్యాణ మండప అధ్యక్షుడు కె.సతీష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## నేటికీ అందని డిసెంబర్ నెల వేతనాలు



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఆర్‌టిపిపిలో పనిచేస్తున్న ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనాలు జనవరి 5 తేదీ వచ్చినా కూడా ఉద్యోగ ఖాతాలో జమ చేయకపోవడంతో ఆరవ తేదీ నుండి ధర్నా కార్యక్రమం చేపడతామని ఆర్టిపిపి చీఫ్ ఇంజనీర్ నాగరాజుకి శుక్రవారం ఉద్యోగ సంఘాలు నోటీసులు అందజేశాయి. జనాలు మాసంలో వరుసగా మూడు పండుగలు ఉన్నాయని మరీ ముఖ్యంగా తెలుగువారి ప్రధాన పండగ సంక్రాంతి వస్తుందని వేతనంలో అందకపోవడంతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర నిరాశకు చదువుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు వివిధ బ్యాంకులలో పర్సనల్ లోన్లు, ఎడ్యుకేషన్ లోన్లు, మోటార్ వెహికల్ లోన్స్, తెచ్చుకున్నారని వాటికి ప్రతినెల 5వ తేదీ లోపు వాయిదాలు చెల్లించాల్సి ఉంటుందని,సకాలంలో బ్యాంకులో వాయిదాలు చెల్లించుకుంటే అపరాధ రుత్సములు వడ్డీలకు వడ్డీలు చెల్లించవలసి వస్తుందన్నారు.ఈ విధంగా చేయటం వల్ల సివిల్ స్కోర్ కూడా దెబ్బతింటుందని,అలాగే ఉద్యోగుల పిల్లలు దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదువుకుంటున్నారని, అవసరం నిమిత్తము డబ్బులు పంపించాల్సి ఉంటుందని వేతనాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పునరావృతం కాకుండా ప్రతినెల 1వ తేదిన ఉద్యోగుల ఖాతాలలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని వారుకోరారు. కార్యక్రమంలో యూనియన్ సంఘాల నాయకులు సుబ్బిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తిరుపాల్రెడ్డి, రమణయ్య, జగదీశ్ రెడ్డిలు పాల్గొన్నారు .

## సర్పంచ్‌లకు వీధి లైట్లును అందజేసిన కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో శుక్రవారం రైల్వే కోడూరు ఎంపిడిఓ కార్యాలయం నందు కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు వీధి లైట్లును ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అందజేశారు.ప్రతి ఒక గ్రామానికి, ప్రతి ఒక వీధికి లైట్లును అమర్చాలని సర్పంచ్ లకు ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ పాలెంకోట రత్నమ్మ, సర్పంచులు,అనాల కవితాచెంగల్ రెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, గునిశెట్టి రమేష్ ఎండిఓ జోషప్ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

**రాయచోటి మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణములోని శ్రీ హాసన్ దాదా దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా దర్గా కమిటీ వారు శుక్రవారం గంధం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం , మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికిహసన్ దాదా భక్తులకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎంపీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి లు మాట్లాడుతూ దర్గా అభివృద్ధి అభివృద్ధి కోసం సహా సహకారాలు అందిస్తామని, వచ్చే సంవత్సరంలో ఉరుసు ఉత్సాహాలు అన్నమయ్య జిల్లా స్థాయిలో గొప్పగా విస్తృతంగా ప్రచారం చేసి అసన్ దాదా దర్గా పేరు మారు మ్రోగేలా ఉరుసు ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ షరీఫ్, కమిటీ సభ్యులతో పాటు మాజీ కో ఆప్షన్ సభ్యులు హాజీ సలావుద్దీన్, పాత రాయచోటి అన్నయ్య, టిడిపి మైనార్టీ నేత ఇర్షాద్, నిసార్,తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు అన్నం వడ్డిస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం,ద్వారకానాథ్‌రెడ్డి

## వానరం బాలామృతం ప్యాకెట్‌తో విన్యాసం



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఓ వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనం ముందు భాగంలో బాలామృతం ప్యాకెట్ దాచి ఉంచబడింది. బాలామృతం ప్యాకెట్ ను వానరం బయటకు తీసి ఆరగించి ఖాళీ ప్యాకెట్ తో ముఖం చాటేసి ఫోటో ఫోజులు ఇవ్వడం అందరిని ఆకట్టుకుంది.అంగన్వాడీల సమ్మె తో మాతాశిశుసంరక్షణ ఆగిపోరాదని ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సచివాలయ సిబ్బందితో పాటు పలు శాఖల అధికారులను కేటాయించారు. అయితే ఆ సెంటర్ల లో చిన్నారులకు బాలామృతం అందిస్తున్నారో లేదో తెలియదు గాని ఎంపీడీవోకార్యాలయావరణంలోనిత్యం వానరుల బెడద ఎక్కువగా ఉంటుంది. అందులోని ఓ సీనియర్ వానరం కాంపౌండ్ లోని ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తూ వచ్చి ఓ వాహనం లో గల బాలామృతం ప్యాకెట్ గమనించి చించి స్వాహా చేసింది. అదే సమయంలో అక్కడే గల పాత్రికేయులు ఫోటో తీయడానికి వెళితే ఆ వానరం ఖాళీ ప్యాకెట్ ముఖానికి అడ్డం పెట్టుకొని ఈ ప్యాకెట్ నేను అంగన్వాడి సెంటర్ నుండి తేలేదు. కేవలం ద్విచక్ర వాహనంలో తీసుకొని ఆకలి తీర్చుకున్నాను. దయచేసి నా ఫోటో తీసి పేపర్లో వేసి నా పరువుతీయకండిసార్అనేరీతిలోఫోజుఇవ్వడంఫోటోతీయగానే ఆ వానరం ఫోటో వద్దంటే తీస్తావా అని ఆగ్రహంతో బెదిరింపులకు దిగడం అక్కడేగల పలువురువానరంచేసినహావభావాలపైనవ్వుఆపుకోలేకపోయారు. ఇదీ చిన్నారులకుఅందాల్సినబాలామృతంప్యాకెట్ పరుల పాలవుతోంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం కనీసం వారి ఇంటికైనా చేర్చే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆరాధనా గురుపూజ మహోత్సవంలో పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివా కుమార స్వాముల ఆహ్వానం మేరకు మరియు మండల టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు శ్రీ ఈశ్వరీ దేవి మహోత్సవాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ఘన స్వాగతం పలికి వేదపండితులు ఆశిస్సులు అందజేసి, పట్టు శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించిన సత్కరించిన కమిటీ సభ్యులుజగద్గురు శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పౌత్రియగు (మనుమరాలు)జగన్మాత శ్రీ శ్రీ మహాదేవి అమ్మ వారి ఆరాధన మహోత్సవాలు సందర్భంగా తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు విశ్వబ్రాహ్మణసాధికారిక కమిటీ తరపున ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్, టీటీడీ మాజీ చైర్మన్ పెద్దలు పుట్టా సుధాకర్‌యాదవ్‌తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగునియోజకవర్గఇంచార్జ్ శ్రీ భూపేష్ అమ్మవారి ప్రత్యేకపూజలుపాల్గొనితీర్థ ప్రసాదాలు స్వీకరించారు.జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారి మఠాధిపతులు, "శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వామి" వారు ప్రత్యేక ఆశీర్వచనాలను తెలియజేశారు.





## నాసిరకంగా డ్రైనేజీ, సిసిరోడ్ల నిర్మాణాలు

– టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలో జరుగుతున్న డ్రైనేజీ, సిసిరోడ్లు నిర్మాణ పనుల్లో నాణ్యత కొరవడి, నాసిరకంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక టిడిపి నేతలతో కలిసి ఆయన డ్రైనేజీ, సిసిరోడ్ల పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా వేంపల్లెలో జరుగుతున్న డ్రైనేజీ, సిసిరోడ్ల నిర్మాణ పనులు ఒక ప్రణాళిక ప్రకారం లేదని, క్యూరింగ్ లేకుండా డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాలు జరుగుతు న్నాయన్నారు. అలా చేస్తే ఎక్కువకాలం నిల్వక దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. అలాగే కల్వర్టులు ఉన్నచోట త్వరగా పనులు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకు తగిన మంది పనివాళ్లు లేకపోవడం నత్తనడకన సాగుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే పులివెందుల రోడ్డు పనులు పూర్తి కాలేదని, గండి-కడపరోడ్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా త్రాగునీరు పైపులైను పనులు చేయకుండా, డ్రైనేజీ పనులు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శిం చారు. ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ప్రజలతరపునకోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అల్లాబకష్, ఇలియాస్, హబీబ్, వల్లిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్సై ఎస్ కె రోషన్

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలపరిధిలోఎవరైనాఅసాంఘిక కార్యక్రమాలకు పాలుపడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రోషన్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా శుక్రవారం సింహాద్రిపురం మండలం, వై.కొత్తపల్లి గ్రామం లోని పులివెందుల - తాడిపత్రి మెయిన్ రోడ్ పక్కన తన చిల్లర అంగడి ముందు తెల్లటి సంచిలో మద్యం బాటిల్ లను వుంచుకొని దారిలో వచ్చి పోయే వారికి ప్రభుత్వ రేటు కంటే ఎక్కువ మొత్తానికి ఒక వ్యక్తి అమ్ముతున్నాడని శుక్రవారం సమాచారం రావడంతో సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్ కె రోషన్ ఆయన నేను నా సిబ్బంది సహాయంతో చట్ట పరమైన అనుమతి లేకుండా అధిక రేట్లకు దారిలో వచ్చి పోయే వారికి మద్యంబాటిల్ లను అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి రాయల్ ప్యాలెస్ వి సూప్ బ్రాందీ 180 ఎంఎల్ 3 లిక్విడ్ బాటిల్స్‌ను ఈ పిక్ సర్వీస్ క్లాసిక్ విస్కీ 180ఎంఎల్ 3 లిక్విడ్ బాటిల్స్ లను స్వాధీనం చేసుకోని అతనిని అరెస్ట్ చేసి అతనిపై కేసు నమోదు చేయడం అయినది.సింహాద్రిపురంమండలంనందు ఎలాంటి అసాంఘీకకార్యకలాపాలుఉన్నఫోన్ 9121100 613 నెంబ ర్‌కి కాల్ చేసి తెలియ



చేయగలరు,అట్టివారిపేర్లు గోప్యంగా ఉంచబడును వారికి పారితోషకం ఇవ్వబడును అని సింహాద్రి పురం ఎస్సై తెలియ చేయడం జరిగింది

## జిసిటిఏ కాలమాని క్యాలెండర్ ఆవిష్కరణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారి అధ్యక్షతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం జిసిటిఏ కాలమని క్యాలెండర్ ను ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారు ఆవిష్కరించారు. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దంలో అధ్యాపకులు నిరంతర కృషి చేస్తున్నారని మంచి భవిష్యత్తుతో మార్గ నిర్దేశకులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిసిటిఏ జోన్-4 అధ్యక్షులు డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధ్యాపకుల వేతన సవరణ సాధన లోనూ కెరీర్ అడ్వాన్స్‌స్కీమ్‌సిఎఎస్‌ను అధ్యాపకులు అధ్యాపకులకు అమలుపరచడంలోనూ ,అధ్యాపకుల వివిధ రకాల సర్వీస్ సమస్యలను తీర్చటంలో జిసిటిఏ ప్రధాన పాత్ర పోషిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిసిటిఏ సభ్యులు డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి డాక్టర్ నరసింహారావు వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, అయ్యవారురెడ్డి,చెన్నరాయుడు, శివ కేశవ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సంక్షేమం వైసీపీ తోనే సాధ్యం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమం జరగాలంటే వైసీపీ హయాంలోనే సాధ్యమని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని38,40వార్డులలోవారి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డులలో వైసీపీ హయాంలో జరిగిన సంక్షేమాన్ని గురించి వివరించారు. రానున్న ఎన్నికలలో తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా పట్టణాధ్యక్షురాలుకోనేటిసునంద,మున్సిపల్ ఏసిపి మునిరత్నం, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాం




**వీరబల్లి మేజర్‌న్యూస్ :** రెండవ రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయచోటి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ మహమ్మద్ అలి ఖాన్, వాలంటీర్స్, వీరబల్లి మెడికల్ ఆఫీసర్, ఏ ఎన్ ఎం, వైసిపి నాయకులు పి. శివ కలిసి దత్తత తీసుకున్న ఓదివీడు గ్రామ నందు ఇంటిఇంటికితిరిగి ఆరోగ్యము, కుటుంబ సంక్షేమం,పౌష్టిక ఆహార అవగాహన గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమం నందు మంచి ఆరోగ్యం వలన ఈ దేశం యొక్క భవిష్యత్తు బాగుంటుందని, కుటుంబ సంక్షేమమే సమాజ క్షేమమని, సమాజం బాగుంటే మన దేశం ప్రపంచ యవనికపై ఫరిడావిల్లుతుందని తెలియజేయడం జరిగినది పౌష్టికాహారం తీసుకోవడం వలన అనారోగ్యం రాదని, ముఖ్యంగా గర్భవతులైన మహిళామణులు మంచి పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని ,పిల్లలకు కూడా మంచి ఆహారం ఇవ్వాలని తద్వారా నేటి బాలలే రేపటి పౌరులని,కండగలిగినవాడేమనిషిఅన్నగురజాడ వారి సూక్తి నిజమవుతుందని, వృద్ధులు మంచి బలవర్ధక ఆహారం తీసుకుంటే వారు మరికొంత కాలం జీవించగలరనిఎన్ఎస్ఎస్‌వాలంటీర్లుప్రజలకుతెలియజేశారు. ఈ కార్యక్రమంలోఓదివీడుగ్రామప్రజలుపురప్రముఖులుపాల్గొని సంతోషం వెలిబుచ్చారు.

## తొగట వీర క్షత్రియ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తొగట వీర నాయకులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రాయలసీమ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి, ప్రతిభ కనబరిచన తొగట వీర క్షత్రియ పేద విద్యార్థుల కు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని శ్రీమద్ పెద్ద అహోబిలం క్షేత్రియ సేవ సంఘము వారి అన్నసత్రం కమిటీ అధ్యక్షులు పల్లా శేషయ్య పేర్కొన్నారు. ఈ నెల5 వ తేదీ శుక్రవారం జమ్మలమడుగు శ్రీ చోడేశ్వరి దేవస్థానం ప్రాంగణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ అహోబిలం క్షేత్రం లో ప్రతి ఏడాది భక్తుల కు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. గత 2 సంవత్సరాలనుండి బాగా చదువుతున్న తొగట కులస్థుల విద్యార్థులకు వారి చదువుకు ఉపయోగం పడేవిధంగా ఆర్థిక సహాయం అందచేయడం జరిగిందన్నారు. అదే విదంగా ఈ సంవత్సరము కూడా రాయలసీమ స్థాయిలో వృత్తి విద్య కోర్సులలో 80 శాతం పైగా ప్రతిభ కనబరచిన 100 మంది విద్యార్థులకు 15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుంది. మా అన్నదానం కమిటీఆధ్వర్యంలోఉచిత వివాప ీలు, మెగా విద్యాశిబిరలు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అలాగే ఎన్నో సామిజిక కార్యక్రమాలు నిర్వహించడం జరింగింద ్న్నారు. ఈ ఏడాది కూడా ఈ నెల 7వ తేదీ ఆదివారం మైలవరం మండలం లోని వేపరాల గ్రామంలో గల శ్రీ సీతా రామ కల్యాణమండపం (జి. వి. సుబ్బయ్య )నందు ఉపకారవేతనాలు పంపించేయడం జరుగుతుంద ్న్నారు. ఈ సమావేశం లో శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు గంజికుంట తిరుమలదాస్, కార్యదర్శి కుండా తిరుమలకొండు, కమిటీ సభ్యుడు మాకుల ఉమామహేశ్వరుడు, గౌరిగేరామస్వామి, మద్ధకం ధనుంజయ, ముప్పురి సుబ్బయ్య, అహోబిలం కమిటీ కోశాధికారి పల్లా నాగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై వెలుగు సంస్థలో అవగాహన




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ద్వారా ఓటు ఎలా వెయ్యాలో తెలియ జేయడానికి మదనపల్లె నుండి సహదేవ,చంద్ర శేఖర్,శ్రీనివాసులు,శరత్ కుమార్ రెడ్డి,ఏపీ వార్డు సౌకర్యాల కార్యదర్శి హరి,ఎపి వార్డు ప్రణాళిక కార్యదర్శి సోములు విచ్చేసి ప్రతి దేశ పౌరుడి యొక్క హక్కు ఓటు అని,దాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలని,ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ల ద్వారా ఓటు ఎలా వెయ్యాలో చక్కగా వివరించారు.అలాగే ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్లను మరియు ఓటు ఎలా లెక్కింపబడుతుందో, ఆ ప్రక్రియనుడెమో ద్వారా,18 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరికి తెలియజేశారు. అనంతరం వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్దులకు కూడా డెమో ద్వారా ఓటు హక్కుగురించిఅర్థవంతంగాతెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగుప్రిసిపల్‌లీనాకుమారి,వెలుగు సిబ్బంది,వృద్దులు పాల్గొన్నారు.

## పులివెందుల ఏపిఎన్‌జిఓ తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల తాలూకు యూనిట్ ఏపిఎన్‌జిఓస్ ఎన్నకలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి పి. నిత్య పూజయ, సహాయ ఎన్నికల అధికారి టి శ్రేనివాసులు ప్రకటించారు.తాలూకా అధ్యక్షులు గజ్జల జగన్నాథ రెడ్డి, కార్యదర్శి జి.ప్రసాద్, కోశాధికారి రామగంగాధర యాదవ్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికఅయ్యారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వై ప్రసాద్ యాదవ్,జిల్లా కార్యదర్శి డి రవి కుమార్, సహ అధ్యక్షులు టి తిమారెడ్డి పాలుగోన్ని నూతన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని డాక్టర్ ఎంవి రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్టులో శుక్రవారం ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను చీఫ్ ఇంజనీర్ టి నాగరాజు ఆవిష్కరించారు. ఆర్టిపిపి అభివృద్ధి విద్యుత్ ఉత్పత్తికి ఉద్యోగులు అంకితభావంతో పరిచేయాలని కోరారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు,కాంట్రాక్టు కార్మికుల సమస్యలు కొత్త ఏడాదిలోనైనాపరిష్కారంఅవుతాయనిఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలముగా పెండింగ్‌లోఉన్న కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ డైలాగ్స్ పేమెంట్ ఉద్యోగుల సమస్యలకోసంపెద్దఎత్తునఉద్యమాలునిర్వహించబోతున్నట్లువారు తెలిపారు. ఈకార్యక్రమంలోహరిఓబుల్ రెడ్డి, శేఖర్, నరసింహులు, గిరిబాబు, కాంట్రాక్ట్ కార్మికుల చంద్రశేఖర్, గంగయ్య, పుల్లారెడ్డి వెంకటరమణలు పాల్గొన్నారు.

## పర్యాటక కార్యకలాపాలకు ఒప్పందం..



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీతో కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల పర్యాటకశాఖ విస్తృత కార్యకలాపాల నిర్వహణ కోసం ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్, టూరిజం విభాగం అధిపతి ఎన్. శివపార్వతి, గయాజ్‌ల ఆధ్వర్యంలో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజుతో ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా నిర్వహించాల్సిన కార్యకలాపాల గురించిన అంశాలపై చర్చించి పరస్పరం అంగీకరించిన అనంతరం ఒప్పంద (ఎంఓయూ) పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కలిగిన రాయలసీమ టూరిజం సంస్థ ఆరు సంవత్సరాలుగాపర్యాటకరంగ అభివృద్ధి కోసం పలు విభాగాలలో విశేష కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుత ఒప్పందం ప్రకారం అకడమిక్ ప్రమోషన్ కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వ పురుషుల కళాశాల పర్యవేక్షణలో సహజ, నిర్మిత, కళా వారసత్వ సంపదలపై అవగాహన, రక్షణ కోసం కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ సంస్థలు రాష్ట్రంలోని ప్రత్యేకించి రాయలసీమలోని సాంస్కృతిక పర్యాటకానికి సంబంధించి యూజీ కార్యక్రమాలనుఅందిస్తోంది.రాయలసీమ టూరిజం సంస్థ ఇప్పటికే పలు సెమినార్లు, వర్క్‌షాప్‌లు, శిక్షణ, అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో ప్రభుత్వ పురుషుల కళాశాల పర్యాటక విభాగంప్రతినిధులు కూడా తమవంతు సహకారం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశాలను మరికొంచెం పెంచుకుంటూ రెండు సంస్థలు కలిసి ఉపన్యాస కార్యక్రమాలు, టూరిజం ఈవెంట్లు తదితర నూతన అంశాలను నిర్వహించేందుకు పాటించాల్సిన సహకారం గురించి చర్చించారు..

## పట్రా కుల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

**ముద్దనూరు మేజర్ న్యూస్ :** రాబోవు తరాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఒడిదుడుకులను ఎదుర్కోవాలంటే ముందుగా మనం పటిష్టంగా ఎదగాలనే భావనతో ప్రతి గ్రామం, మండలం లోని పట్రా కులాన్ని, వాటి సంక్షేమాలని తెలుపుతూ పోవాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్రా కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి కదిరి వారి కడప జిల్లా పట్రా కుల జిల్లా కమిటీని ఎన్నుకొనుటకు మండలంలోని ఆరేపల్లి కోసినేపల్లి నాయకులను రాష్ట్ర కమిటీలోనూ,జిల్లా కమిటీలోను, నిన్ను కోవడమే కాకుండా పులివెందుల మండలం తొండూరు మండలం గ్రామాలకు చెందిన పట్రా కుల జిల్లా కమిటీని ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు గోసుల గంగులయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల ఉత్తన్న, పోతినేని ఉత్తన్న, ప్రసార కార్యదర్శులు ఎంసుధాకర్,చంద్ర చిత్ర శ్రీనివాసులు, చల్లవేమయ్య, సహాయ నాయకులుగా లక్ష్మయ్య కుమారు భీమయ్య,జయుడు,మాధవ ప్రతాప్ నాయుడు, చిన్న గంగన్న పెద్ద సంఖ్యలో పట్టణ కుల నాయకులు పాల్గొన్నారు.



# హార్సిలీహిల్స్‌లో పరిసరాల పరిశుభ్రత, నిఘా పటిష్టంగా అమలు చేయండి

### జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ లో పరిసరాల పరిశుభ్రత, నిఘాను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హార్సిలీహిల్స్ ను కలెక్టరు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగా అభివృద్ధి పరిచిన టౌన్ షిప్ కమిటీ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం హిల్స్ పై రెవెన్యూ భవన్ అభివృద్ధి, మరమ్మత్తు పనులను ప్రగతిని పరిశీలించారు. అంతకుముందుగా హార్సిలీహిల్స్ కు పైకి వెళ్ళే రహదారి ప్రారంభంలో సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, హిల్స్ నేమ్ బోర్డును అందరికీ కనపడేలా అభివృద్ధి పరిచి లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. హిల్స్ పైకి వెళ్లే దారిలో ఉన్న తిరుమల శ్రీవారి పాదాలు వద్ద కలెక్టరు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హార్సిలీహిల్స్‌లో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలని, నిఘా నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి వివిధ అంశాలలో తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఆర్డీవో మురళి, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంపీడీవో శంకరయ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పెన్షన్ రూ.3వేలకు పెంపుతో అవ్వతాతల మొహాలలో ఆనందం

### – పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి



**గుర్రంకొండ,మేజర్‌న్యూస్ :** అవ్వతాతలకు అండగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని మూడు వేల రూపాయలు పెన్షన్ పంపిణి చేస్తూ పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా వృద్ధాప్య పింఛన్లు రూ.3 వేలు అవ్వతాతలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి అనుబంధ విభాగ క్రిస్టియన్ చైర్మన్ బోనాసి జాన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చారంటే నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ, రెండు సంవత్సరాలు కరోనా వల్ల రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు తలెత్తిన,అవ్వ తాతల ముఖంలోచిరునవ్వులు చూడాలని పెన్షన్ మూడు వేల రూపాయలు చేస్తూ నేడు ఆ 3 వేలు రూపాయలు తీసుకున్న అవ్వతాతల మొహాలలో ఎంతో సంతోషంకనబడుతోందన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గంలో శాసనసభ్యులుగా చింతల రామ చంద్రా రెడ్డి,రాజం పేట పార్లమెంట్ సభ్యులుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయానికి అందరూ సహక రించాలని కోరారు. ఇంకా మీకు మేలు చేసే కార్యక్రమాలకు అవకాశం కల్పించాలన్నారు. అనంతరం బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 66 లక్షలు మం దికిపైగా మూడు వేల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని కొని యాడారు. కావునజగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అవ్వతాతలు అండగా నిలిచిమరోసారిముఖ్యమంత్రినిచేసుకోవడానికిఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మండల కన్వీనర్ జెడ్పిటిసిఅలీఖాన్,ఎంపీపీ అప్పల, సర్పంచ్ జమీర్ అలీ ఖాన్,మండల వైకాపా నాయ కులు జయ చంద్ర రెడ్డి,సుధీర్ రెడ్డి, ఎంపీ టీసీలు,జడ్పీటీసీలు గుర్రంకొండ మండలం ఎంపిడి ఓ,తహసిల్దార్లు పాల్గొన్నారు.

# వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** సూపర్ బజార్ వీధిలో వికసిత ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో బుషారి హెల్పింగ్ హ్యాండ్ కువైట్ (బుషారి గ్రూప్ )వారి సహకారముతో 40వ వార్డు చెందిన శిలపోగు రామలక్షుమ్మ కు బోన్ క్యాన్సర్ బాధపడుతున్న పేదరాలికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం మరియు ఆరు మంది నిరుపేద కుటుంబాలకు 16 రకాల నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ బుషారి రెడ్ బుల్ కంపెనీ వారిని అడగగానే వెంటనే స్పందించి వారు సహాయం చేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధామని, గురప్ప, పాల్గొన్నారు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# పండుగలా నూతన పెన్షన్ కానుక

### రూ 3వేలు పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం – ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ




**కమలాపురం మేజర్‌న్యూస్ :** పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా అనుకున్న హామీలన్నీ నెరవేరాయి అని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, నూతన వైయస్సార్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నియోజక వర్గమైన కమలాపురంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్యే ఆయన తనయుడు యువ నాయకులు నరేన్ రామంజుల రెడ్డి పాల్గొన్నారు, నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా మూడువేల రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుంది అన్నారు, సంక్షేమ పాలనలో నూతన ఒరవడిని వైయస్ జగన్ మోహన్ రెడ్డి సృష్టించారన్నారు అన్నారు, యువ నాయకులు నరేన్ రామంజుల రెడ్డి మాట్లాడుతూ పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకతో అవ్వ తాతల ముఖంలో ఆనందం కనిపిస్తుంది అన్నారు, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, మండల వైసిపి అధ్యక్షులు ఉత్తమ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులు రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆర్ వి ఎన్ ఆర్, పుల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, మర్రి సుబ్బన్న, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# పాడి రైతులు సబ్సిడీ గడ్డి గింజలను సద్వినియోగం చేసుకోవాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం 100% సబ్సిడీ అందిస్తున్న గడ్డి గింజలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం పందిళ్ళపల్లి పశువైద్యశాలలో పాడి రైతులకు సబ్సిడీ గడ్డి విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పశువులకు ఉచితంగా గాలుకుంటూ సూదులు వేయించుకోవాలన్నారు. పాడి రైతు ఆరోగ్య కార్డులు పొంది పశువులు వివరాలు అందులో నమోదు చేసుకొని వాటికి సంబంధించిన విషయాలను పశు వైద్యశాలనుసంప్రదించిసేవలుఉపయోగించుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వము రైతు ముంగట పశువులకు సూదులు ఉచిత మందులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువు ఆరోగ్య కార్డు ద్వారా ప్రభుత్వ నుంచి వస్తున్న సబ్సిడీవిత్తనాలు పిండి తదితరులు వస్తువులను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ ఎన్ రవికుమార్ పశు వైద్యాధికారి డాక్టర్ ఎం మహేష్ ఎల్ ఎస్ ప్రసన్న బాబు రైతులు పాల్గొన్నారు



రైతులకు సబ్సిడీ గడ్డి విత్తనాలు అందజేస్తున్న మాలకొండయ్య

# రైతు నాయకుడు బొజ్జ దశరథ రామి రెడ్డిని కలిసి ఉద్యమ సంఘీభావం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాయలసీమ రైతుల సాగునీటి ప్రాజెక్టుల హక్కుల కోసం, నూతన ప్రాజెక్టుల కోసం జరిపే ఉద్యమంలో ప్రభుత్వ బెదిరింపుల అక్రమ కేసులలో అరెస్టుపై జైలు నుంచి బయటికి వచ్చిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ్ రామ్ రెడ్డి గారిని ఈరోజు నంద్యాలలోని ఆయన కార్యాలయంలో కలిసి ఉద్యమ సంఘీభావం తెలియజేసిన సహచర తోటి రైతు ఉద్యమకారులు కడప జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ. సమితి సభ్యులు గోపాల్, న్యాయ విద్యార్థి విభాగం నాయకుడు గంజికుంట నాగరాజు ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ పాలకులు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పైన, రాయలసీమ అభివృద్ధి పైన మాట్లాడే వారి పైన ఉద్యమించే వారి పైన అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం తప్ప ఉద్యమకారులు తెలియజేసిన సమస్యలను పరిశీలన కూడా నోచుకోకపోవడం, ఆలోచించడానికి కూడా ప్రయత్నం చేయడం లేదని ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో నూతన ప్రాజెక్టులు కాదు కదా ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు కూడా నీరు కరువు అవుతుందని రైతుకు నీరు లేకపోతే దాని ప్రభావం ఒక్కరికి కాదని సమాజంలోని ప్రతి ఒక్కరికి పడుతుందని రైతు ఒక్క సంవత్సరం పైరు పండించకపోతే ఆకలి కరువుతో ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. కావున రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పైన రాయలసీమలోని అన్ని రంగాల ప్రజా సంఘాలు స్పందించాలని కోరారు.

## ఉద్యాన పంటల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి

### కడప ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థి సోనీ



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** రైతులను అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని కడప ఇండిపెండెంట్ బరిలో ఉన్న ఎంపీ అభ్యర్థి సోనీ అన్నారు, శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో విపత్తుల కారణాలవల్ల జరిగినటువంటి ఉద్యాన పంటల నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు..

## వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా అవ్వ తాతలు ముందస్తు పండగ:ప్రభుత్వ విప్ కొరముట్ల




**పుల్లంపేట మేజర్ న్యూస్ :** శుక్రవారం మధ్యాహ్నం పుల్లంపేట మండల సభ భవనంలో వైయస్సార్ పెన్షన్ కార్యక్రమంఎండిఓ రఘురాం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 66 లక్షల మందికి వివిధ పెన్షన్లు ఇవ్వడంలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. పుల్లంపేట మండలంలో 5000 మంది లబ్ధిదారులకు కోటి యాభై లక్షల రూపాయల ఫైచులకు పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు సీనియర్ వైయస్సార్ నేత కొల్లం గంగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, టూరిజం డైరెక్టర్ వి సాయి కిషోర్ రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, పుల్లంపేట సర్పంచ్ ఏ.శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మల్లికార్జున, వివిధ సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి సచివాలయ అధికారులుపాల్గొన్నారు.



## నేడు పోరుమామిళ్లలో వైయస్సార్ పింఛన్ కానుక కార్యక్రమం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఈనెల ఆరవ తేదీ ఉదయం 9 గంటలకు పోరుమామిళ్ల మండల అభివృద్ధి కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో వరప్రసాదరావు తెలిపారు. అవ్వ తాతల పింఛన్ 2750 రూ 3000 రూ లకు పెంచిన నేపథ్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధా పి ఆర్ అండ్ ప్రభుత్వం సలహాదారులు నాగార్జున్ రెడ్డి ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి జడ్పిటిసి మండల వైస్ ప్రెసిడెంట్ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున పంచాయతీ కార్యదర్శులు మరియు వెల్ఫేర్ అసిస్టెంట్లు పింఛన్ దారులు, ప్రజలు తప్పక హాజరై ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎంపీడీవో కోరారు.

# చిట్వేలిలో వైభవంగా ఈశ్వరమ్మ తిరుణాల మహోత్సవాలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనవరాలు ఈశ్వరమ్మ తిరుణాల మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి రాష్ట్రము నలుమూలల నుంచి చిట్వేలి ప్రాంతానికి చేరుకున్న భక్తులు చిట్వేలి వీధుల గుండా ఈశ్వరమ్మ స్మరిస్తూ జేజేల పలుకుతూ ఆశ్రమానికి చేరుకున్నారు. చిట్వేలి ప్రముఖులు పెద్దలు వచ్చిన భక్తులందరికీ అన్ని రకాల సదుపాయాలు కల్పించడంలో సఫలీకృతులయ్యారు ప్రతి ఒక చిట్వేలి పౌరుడు రాష్ట్ర నలుమూల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికీ సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. స్వచ్ఛంద సంస్థలకు సమాజ సేవకులకు పరోపకారానికి చిట్వేలి ప్రజలు పెట్టిన పేరు గౌరవ ప్రతిష్టలు పెంపొందింపజేసి ఇలాంటి కార్యక్ర మాలు భక్తితోఅత్యంతవైభవంగా కేఎస్ అగ్రహారంలో కుమ్మరిపల్లి దగ్గర ఉన్న రంగయ్య స్వాముల వారి ఆశ్రమాలలో జరుగును. అమ్మ మాలను ధరించి అమ్మను దర్శనం చేసుకుని 42 రోజులపాటు నిష్టగా ఉండి అగ్రహారంలో అమ్మమాలను తీసివేయడం జరుగుతుంది. ఉదయము నుండి సాయంత్రం వరకు కార్యక్రమాలు ప్రారంబమైనాయి మధ్యాహ్నం వేలాది భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుంది అలాగే ఆరవ తేదీ ఈశ్వరమ్మ వారి ఊరేగింపు ఉత్సవము వైభవంగా జరుగును. చిట్వేలి మండలంలోని ప్రముఖులు భక్తులు అందరూ కూడా ఈశ్వరమ్మ తిరుణాల మహోత్సవంలో పాల్గొని భక్తి పరవశ్యంలో మునిగి తేలవలసిందిగా ఆలయ ధర్మకర్తలు కార్యనిర్వాకులు తెలియజేశారు.



# మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని :సిపిఎంనాయకులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికు లందరూ నిరవధిక సమ్మె 11 రోజు కొనసాగిందనీ పట్టణంలోని స్థానిక మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు చేస్తున్న సమ్మె కు సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏసుదాస్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కో –ఆర్డినేటర్ మంచాల. పుష్పరాజ్ మద్దతు తెలిపారు.ఈ సంద ర్భంగా సిపిఎం పార్టీ నూతన కార్యదర్శి ఏసుదాస్ ఆయన మాట్లాడుతూ జగనన్న పాదయాత్ర లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు అందరూ కూడా ఈ సమ్మెలో పాల్గొన్నారనీ మా మొక్క ప్రధానమైన డిమాండ్లు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.ఆప్కాస్ రద్దు చేయాలి. సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి.. నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలి. ప్రతినెల 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలి.. జీవో నెంబర్ సెవెన్ ప్రకారం క్యాబ్ డ్రైవర్లకు 18500 జీతం ఇవ్వాలి. ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.. కరోనాల తీసుకున్న కార్మికులకు. ఆప్కాసులో కలపాలి వారికి వేతనాలు పెంచాలి.చనిపోయిన కార్మికుల స్థానంలో తొందరగా ఉద్యోగాలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ....అలాగేఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను, రెగ్యులర్ చేయాలనే ప్రధాన డిమాండ్, చేశారుకోవిడ్ 19 కార్మికులను చేర్చాలనీ డ్రైవర్స్‌కి హెల్త్ అలవేన్స్ ఇవ్వాలని, అడిషనల్ కార్మికులకు వర్తింప చేయాలని క్లబ్ డ్రైవర్స్ కి 18500 జీతము చెల్లించాలనిడ్రైవర్ల కు 32500/– రూలు ఇవాలని, ఎలక్ట్రిషన్ సిబ్బందికి స్కిల్డ్,సెమీ స్కిల్డ్ జితాలు ఇవ్వాలని,తడిచెత్త పొడిచెత్త వేరు వేరు చేయించడం లో కార్మికులు తీవ్రం ఇబ్బ ందులకు గురవుతున్నారు. ఎందుకంటే అందులో డైఫర్ లు,ప్యాడ్ లు, నోటితో చెప్పుకొనివి వస్తున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల పట్ల మొండి వైఖరి వీడి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో నిరవధిక సమ్మెను మరింత ఉధ్రింతానికి అయినా కార్మికుల సిద్దం కావాలని , అప్పటికి కూడ ఔట్ సోర్సింగ్ కార్మికు లను రెగ్యులర్ చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష కి సిద్ధపడతమని ప్రభుత్వాన్ని హెచ్చరించరు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ జిల్లా కమిటీ సభ్యుడు నాగన్న సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి. విజయ్, ఎస్ఎఫ్ఐ–డివైఎఫ్ఐ బాధ్యుడు వినయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పద ముత్తం.రాజేష్, మున్సిపల్ కార్మికులుఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జయహో బీసీ సదస్సు టిడిపి విజయానికి నాంది

### – టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై,బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగిన జయహో బీసీ సదస్సు సూపర్ సక్సెస్ అయినట్లు టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం సురేంద్రయాదవ్ మాట్లా డుతూ వచ్చే శాసనసభ ఎన్నికలకు బీసీలు ఎలా సిద్ధంకావాలనేఅంశాలనుఈ సదసులో టిడిపి ముఖ్యనేతలు క్లుప్తంగా వివరిం చారన్నారు .ముఖ్యంగా ఈ నాలుగన్నరేళ్ల కాలం లోబీసీలుతీవ్ర ఇబ్బందులు ఎదురొ ్కన్నార న్నారు .గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీలపై దాడులు, దౌర్జన్యాలు జరిగాయని ఆరోపించారు.బీసీలను నయవంచన చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన రీతిలో బుద్ధిచెప్పాలన్నారు.పేరుకు మాత్రం 56 కార్పొరే షన్లు ఏర్పాటు చేశారని, చైర్మన్లు డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే వాటిని పక్కన పెట్టేసి అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారం లోకి తీసుకురావాలని అధినేత సూచించారన్నారు. ఇకపోతే టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టంతో పాటు,అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు, పనిముట్లను అందజేయడం జరు గుతుందన్నారు. అదేవిధంగా రాజంపేట పార్లమెం టు పరిధిలోని అన్నిఅసెంబ్లీ నియోజక వర్గాలలో బీసీలను చైతన్య పరిచేందుకు పార్టీ అధినాయ కత్వం రెండు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇకపోతే జయహో బీసీ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండితరలివచ్చి జయప్రదం చేసినగ్రామ, మండల, నియోజక వర్గం ,జిల్లా,రాష్ట్ర బీసీకమిటీలనాయకులు,పార్టీముఖ్యనేతలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# దేశభవిష్యత్తులో యువత పాత్ర చాలా కీలకం

18 ఏళ్లు నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి - జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్





**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** దేశభవిష్యత్తులో యువత పాత్ర చాలా కీలకమైందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ తెలిపారు. ఓటు హక్కు నమోదు, ఓటరు చైతన్యంపై శుక్రవారం రాయచోటి శ్రీసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, ఈనాడు-ఈటివి ఆధ్వర్యంలో 18 ఏళ్లు నిండిన యువత, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఆర్డీవో రంగస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేటప్పుడు ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని ఆయన తెలిపారు. యువత ఓటు నమోదు చేసుకోవడంపై ఆసక్తి చూపడం లేదని, ఓటు హక్కు ఉన్నా వినియోగించు కోవడం లేదని కలెక్టరు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తును మార్చుకోవడానికి ఓటు హక్కు ఆయుధాన్ని రాజ్యాంగం ఇచ్చింది. ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును వినియోగించు కోకుంటే కలిగే నష్టాలను వివారించారు. వ్యవస్థ పటిష్టంగా అమలు కావాలంటే ప్రతి ఒక్కరూ చైతన్యం కావాలి. ఎన్నికలలో ప్రలోభాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిది. ఎట్టి పరిస్థితుల్లో మిస్ కాకుండా ఓటు వేయాలి. చదువుకోని వారు, ముసలివారు కూడా ఓటు వేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా యువత ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు వినియో గించుకోవడం ద్వారా రాబోయే 5 సంవత్సరాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు.కార్యక్రమంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ సక్రమంగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు కావాల్సిన ఆవశ్యకతను, ఓటు విలువ, ప్రాధాన్యత తెలుపుతూ ప్రలోభాలకు లొంగకుండా ఓటును సద్వినియోగపరుచుకోవాలని ఆర్డీఓ కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు చైతన్య కార్యక్రమాలలో యువతప్రతిఒక్కరుపాల్గొని విజయవంతం చేయాలన్నారు. యువత ఓటరుగా నమోదు కావాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. అలాగే ఓటు యొక్క విలువను ఓటరుగా ఎందుకు నమోదు కావాలి తదితర విషయాలపై కళాశాల విద్యార్థులు సదస్సులో వివరించారు.అనంతరం దేశ సైనికుల సంక్షేమ నిధి కొరకు కళాశాల తరపున విద్యార్థులు సేకరించిన విరాళం రూ.30వేల చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,ఆప్కాబ్ చైర్మన్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని మండల కాంప్లెక్స్ లో ప్రాథమిక సహకార పరపతి సంఘం నూతన కార్యాలయానికి నాబార్డు నిధులు దాదాపు 74 లక్షల రూపాయలతో నిర్మించుటకు భూమి పూజ చేశారు. ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ దాసరి సుధా, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి పాల్గొన్నారు. ఈ కార్యాలయం వీలైనంత త్వరలో నిర్మించాలని కాంట్రాక్టర్ ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఆదిత్య రెడ్డి, పి ఆర్ అండ్ ఆర్ డి సలహాదారులు నాగార్జున్ రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మాజీ జెడ్పిటిసి శారదమ్మ ,మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, సింగల్ విండో అధ్యక్షులు, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, మండలం కో ఆప్షన్ నెంబర్ అల్లా, పోరుమామిళ్ల పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ రాళ్లపల్లి రవి, నరసింహులు చాపాటి నారాయణరెడ్డి, ఓబయ్య ,హబీబ్ భాష పాల్గొన్నారు

# ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందులలోని “ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల” యందు “ఫ్రెషర్స్ డే వేడుకలు” శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టి. సుశీల,అసోసియేట్‌డీన్,ఉద్యాన కళాశాల, పులివెందుల,ముఖ్య అతిధిగా ఎం.వి.ఎస్. నాయుడు , అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల, పులివెందుల విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి టి. సుశీల మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎం.వి.ఎస్. నాయుడు కళాశాల లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలికి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సర విద్యార్థులు అందరు వేదిక మీద నుంచి మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వితీయ సంవత్సర విద్యార్థులు స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, శ్రీమతి నజ్మా, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, కుమారి పావన దీప్తి, డాక్టర్ రాజశేఖర్, ఎన్. వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధ అవ్వ అనంతలోకాలకు

మానవత్వం చాటుకున్న వివేకానంద సేవాశ్రమం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** గత ఆదివారం రంగసముద్రం సత్రం వద్ద కన్నకొడుకే తన తల్లిని వదిలివేస్తే వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, రామతులసి లు అక్కున చేర్చుకున్న విషయం తెలిసిందే. కానీ ఆ అభాగ్యురాలైన అమ్మ శుక్రవారం కన్నుమూసింది. సేవాశ్రమం నిర్వాహకురాలు ముత్తుముల రామతులసి మాట్లాడుతూ రోడ్డు మీద దుర్భర జీవితం గడుపుతూ, ఒళ్ళంతా పురుగులు పొరాడుతున్న ధనలక్ష్మి అనే అమ్మను ఆశ్రమానికి తీసుకువచ్చినప్పటి నుండి కేవలం నీళ్ళు తప్ప మరేమి తినలేని పరిస్థితిలో ఉండేదని తెలిపారు. బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకట రమణ ఆమె కుటుంబం కోసం ఆరా తీసిన ఎటువంటి సమాచారం దొరకలేదన్నారు. అనారోగ్యంతో మరణించిన ఆ అమ్మకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు దాదన రోశిరెడ్డి, సుంకె వెంకటేశ్వర్లు, సురసుర మనోజ్ కుమార్, సిద్దు శ్రీనివాసులరెడ్డి లు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

# ఘనంగా ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆవిర్భావ సమావేశం

- అన్నమయ్య జిల్లా నుండి పలువురు పెన్షనర్స్ హాజరు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయన్,జనరల్ సెక్రటరీ పెద్దన్న గౌడల ఆధ్వర్యంలో తిరుపతి పట్టణం రాస్ బిల్డింగులో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్రస్థాయి ఆవిర్భావ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో మదనపల్లి,అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ కలిసి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీని బలపరిచారు.అధ్యక్షులు మణికంటె నారాయణ,ప్రధాన కార్యదర్శి ఎన్.మునిగోపాల కృష్ణ,కోశాధికారి తిమ్మయ్య,అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,వైస్ ప్రెసిడెంట్ గురు నారాయణ ఆచారి,రెడ్డెప్ప,వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ లు అన్నమయ్య జిల్లాపరిధిలో మదనపల్లి తరపున తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆవిర్భావసమావేశానికిహజరుకావడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్.ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ తమ డిమాండ్లు వ్యక్త పరిచారు.ఇందులో ప్రతి మాసము ఒకటవ తేది మాకు పెన్షన్ జమయ్యేటట్లు చూడాలని,పెన్షనర్లకురావలసినబకాయిలను వెంటనే చెలించే విధంగా చూడాలని కోరారు. మణికంటె నారాయణ మాట్లాడుతూ పెన్షనర్లకు తాత్కాలిక భృతి(ఐఆర్)రివైస్డ్ పెన్షన్) వెంటనే చెల్లించే విధంగా చూడాలన్నారు.ఆర్టిసి విశ్రాంత ఉద్యోగు లకు సెంట్రల్‌గవర్నమెంట్‌మినిమమ్‌పెన్షన్7500 రూపాయలుచెల్లించాలన్నారు.సీపీయస్ అమలు చేయాలని డిమాండ్‌చేశారు.వీటిపైరాష్ట్రఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్పందిస్తూ అన్ని డిమాండ్లను నెరవేర్చడానికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# మునిసిపల్ కార్మికులను మోసం చేసిన జగనన్న

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కో-ఆర్డినేటర్ మంచాల పుష్పరాజు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికులను వైఎస్ఆర్ ప్రభుత్వం జగనన్న మోసం చేస్తున్నారనిజమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మంచాల పుష్పరాజు అన్నారు శుక్రవారం మునిసిపల్ మస్టర్ పాయింట్ వద్ద చేస్తున్న నిరసనకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయ మైనా డిమాండ్ లు నెరవేర్చుకునేందుకు ఆందోళనలో భాగంగా సమాన పనికి సమాన వేతనం,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను,రెగ్యులర్ చేయాలనే ప్రధాన డిమాండ్,కోవిడ్ 19 కార్మికులను చేర్చాలి అని,డ్రైవర్స్‌కి హెల్త్ అలవేన్స్ ఇవ్వాలని, అడిషనల్ కార్మికులక పిఎఫ్ ఈఎస్ఐ వర్తింప చేయాలని క్లబ్ డ్రైవర్స్ కి 18500 జీతము చెల్లించాలని డ్రైవర్ల కు 32500/- రూ,,లు ఇవాలని, ఎలక్ట్రిషన్ సిబ్బందికి స్కిల్డ్,సెమీ స్కిల్డ్ జితాలు ఇవ్వాలని,అప్పటికి కూడ ఔట్ సోర్సింగ్, కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించరు.ఈ కార్యక్రమం లో జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు పదముత్తం ఎస్సీ సెల్ బీసీ సెల్ ప్రవీణ్, ఎన్ ఐ సి యు డింపు పాల్గొన్నారు.



# ఆడదాం- ఆంధ్రపై సమీక్ష



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆడదాం ఆంధ్ర కార్యక్రమం పై మున్సిపల్ కమిషనర్ పవడాల జగన్నాథ్ శుక్రవారం ఆయన ఛాంబర్ నందు సెక్రెటరీలు,వ్యాయామఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ స్థాయి పోటీలు నిర్వహించడంజరిగిందని,మండల స్థాయిజిల్లా స్థాయి పోటీలలోపాల్గొను క్రీడాకారు లను వారి క్రీడా సామర్థ్యమునుబట్టి జట్టు ఎంపిక చేయాలని ఆయనసూచించారు. వ్యాయా మ ఉపాధ్యాయులురాజేశ్వరిమాధవిలతమంజుల మున్సిపల్ ఆర్వో గంగిరెడ్డి దాశరధి వినోద్ రెడ్డి, సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులు ఉపాధికి గండికొట్టే నిర్ణయాలను మానుకోవాలి




## ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మహిళలందరికీ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రవేశపెట్టి, రాష్ట్రంలో ఆటోలు నడుపుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఐదు లక్షల మంది ఆటో కార్మికుల కడుపు కొట్టకండని,రాష్ట్రంలోని పాలక ప్రతిపక్ష పార్టీలకు మదనపల్లి డివిజన్ ఆటో వర్కర్స్ యూనియన్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు విజ్ఞప్తి చేశారు.మదనపల్లె డివిజనులో అన్ని ప్రాంతాలలోని ఆటో కార్మికులను చైతన్య పరచడానికి,జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం బి.కొత్తకోట పట్టణానికి జేఏసి నాయకులు చేరుకుని,స్థానిక దిగువ బస్టాండ్,పీటిఎం రోడ్లలోని ఆటో కార్మికులతో సమావేశాలు నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటియుసి బి.కొత్తకోట మండల నాయకులు జి.రఘునాథ్ ఎస్.తంబయ్య శెట్టి,ఎస్.ఖాదర్ బాషాలు తమ సంపూర్ణ మద్దతును తెలియ జేశారు.ఈ సందర్భంగా జెఎసి నాయకులు వి.శ్రీరాములు,యస్.రెడ్డిబాషా,ఎం.రెడ్డప్ప,ఎస్.గంగులప్ప తదితరులు ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పక్క రాష్ట్రాలైన కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాలలో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ మంటూ మహిళలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చూసిన మన రాష్ట్ర ప్రతిపక్ష పార్టీలు కూడా మేము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇవ్వడం,ఇది చూసిన పాలక పార్టీ కూడా మేము ఇప్పుడే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రచారం చేయడం,అధికారంలోకి రావడానికి ఒకరు,ఉన్న అధికారాన్ని మళ్లీ నిలుపుకోవాలని ఇంకొకరు పోటీలు పడి మరీ హామీలు గుప్పిస్తున్నారని ఆవేదన చెందారు. ప్రయాణికులను సకాలంలో తమ గమ్యస్థానాలకు తరలించడంలో, పేషంట్లను ఆసుపత్రులకు తరలిం చడంలో ప్రధాన పాత్రపోషించేదిఆటోరంగమేనని,కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించిందని అన్నారు.లక్షల కుటుంబాల జీవనోపాధిగా నడుస్తున్న ఆటో రంగాన్ని కుప్పకూల్చి కార్మికులను రోడ్లపాలు చేయడానికి రాజకీయ పార్టీలు పూనుకోవడం తగదని,ఆటో కార్మికుల కడుపు కొట్టే పథకాలు తీసుకువచ్చే ఏ రాజకీయ పార్టీనైనా రాబోయే ఎన్నికలలో వారికి వ్యతిరేకంగా పనిచేస్తామని వారు హెచ్చరించారు.

# సక్రమంగా విధులు నిర్వహించకపోతే వేటు తప్పదు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** అధికారులు తమ విధులను నిర్వహించకపోతే వేటు తప్పదని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బూతు వారీగా దొంగ ఓట్లు, మృతుల ఓట్లు, డబుల్ ఓట్లు వున్న వారి డేటాను తాను ప్రత్యేక బృందాలతో తెప్పించుకొని ఆధారాలతో సహా పిర్యాదు చేశానని, ఈ విషయమై ప్రొద్దుటూరు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ మోహన్ ని ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిందని వివరించారు. అధికార పార్టీ వారి వొత్తిడి వలన ఆయన సరిగా స్పందించలేదని, ఓటు తొలగించలేదని తెలిపారు. తన ఫిర్యాదు ఎన్నికల సంఘం స్వీకరించి దర్యాప్తు చేసి సస్పెండ్ చేసిందని స్పష్టం చేశారు. రాచమల్లు చెప్పారని ఓట్లు తొలగించి అధికారి, ఇప్పుడు రాచమల్లు కాపాడతారా అని ప్రశ్నించారు. తనపై అక్రమ కేసులు నమోదు చేశారని, ప్రభుత్వాలు శాశ్వతం కాదని, రానున్న తమ తెలుగుదేశం ప్రభుత్వంలో నిజానిజాల నిర్ధారణ చేయిస్తామని వివరించారు. తెలంగాణ లో రాష్ట్ర డీజీపీ లాంటి వారినే సస్పెండ్ చేశారు ఎన్నికల కమిషన్, అలాంటిది మీపై వారు చర్యలు తీసుకోరు అని ఎలా అనుకున్నారన్నారు. ప్రొద్దుటూరు లో 2 టౌన్ సీఐ ఇబ్రహీం గురించి ఫిర్యాదు చేశానని, త్వరలో వేటు తప్పదు. న్యాయస్థానం, కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను చేస్తుందని స్పష్టం చేశారు. ట్రబుల్ మాంగ్లర్స్ అని టిడిపి వారినే టార్గెట్ చేశారు, గూగుల్ మ్యాప్ ద్వారా సమాచారం సేకరించామని, త్వరలో ఇచ్చిన బలమైన ఆధారాల ద్వారా సీఐ ఇబ్రహీం పై చర్యలు తప్పవన్నారు. అందరూ సీఐలకు తానే బాస్ గా ఇబ్రహీం వ్యవహరిస్తున్నారని, మరి ఎస్పై పై దాడి చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, ప్రజల జోలికి వస్తె తాను వుపెక్షించనని తెలిపారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు వారి కుటుంబాల పై మితిమీరిన జోక్యం చేసుకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని, పోలీసులుఇది గుర్తు పెట్టుకొని పని చేయాలని అన్నారు.

# 25వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద 25వ రోజు అంగన్వాడీలు ఒంటి కాలిపై నిల్చుని దండం పెడుతూ నిరసన తెలియ జేశారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శిలక్ష్మీదేవిమాట్లాడుతూ అంగన్వాడీలు 25 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సరైనటువంటి పద్ధతి కాదని ప్రజాపాలన కొనసాగిస్తా ఉందా లేక నిరంకుశ పాలన అవలంబిస్తున్నదని స్పష్టంగా కనబడుతుంది బాలింతలుగర్భవతులు చిన్న పిల్లలు అంగన్వాడీల సమ్మెతో ఎంతో ఇబ్బందులకు గురి అవుతున్నారు వారు అడుగుతున్న న్యాయమైన 26 వేల వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ రిటర్మెంట్ మినిస్టర్ 5 లక్షలు ఫేస్ యాప్ రద్దు చేయాలని వారు తదితర డిమాండ్లకై శాంతియుతంగా సమ్మెను ప్రభుత్వము వారితో చర్చించి విరమింప చేయాల్సింది పోయి పంతానికి పోతున్నది ఇదే పరిస్థితి కొనసాగితే మార్చిలో నిన్ను కూడా ఇంటికి సాగనంతామని హెచ్చరించారు కావున వెంటనే మాకు సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో వెనుకడుగు వేసే సమస్య లేదని నేటి నుంచి రిలే దీక్షలు కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ నిరసనలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ ఏఐటిసి నాయకులు విజయ మంజుల అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి రాజీ సువార్తమ్మ నాగలక్ష్మి పద్మ కృష్ణవేణి లక్ష్మీదేవి నిర్మల శివమ్మ గురుదేవి మరియు అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు వీరికి మద్దతుగా టిడిపి రాష్ట్ర నాయకులు పార్థసారధి రెడ్డి సంఘీభావం తెలపడం జరిగింది ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు నాగరత్నాచారి మద్దతు తెలిపారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు...

## పండుగలా పింఛన్ల పంపిణీ...- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పెంచిన రూ.3వేలువైయస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలు పెంచారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తు న్నా మన్నారు. పెంచిన పింఛన్ ప్రతి పల్లెలోని అవ్వ తాతలు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు కు ఆనందాన్నిస్తోంది న్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, ఎంపీడీవో శంకరయ్య, బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ రఫిక్ అహ్మద్, ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పిటిసి రామచంద్ర,వైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమాపతి రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు నాసిర్ వల్లి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ వైసిపి నాయకులు జాబీర్, నరసింహులు నాయుడు, అధికారులు,సచివాలయసిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులో ఘనంగా మిట్టపల్లి విదార్థ్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - చిన్నారులు,వృద్ధులకు అన్నదానం



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి మండలం,కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు సంస్థ నందు వెలుగు వృద్ధాశ్రమం సూపెరింటెండెంట్ మిట్టపల్లి ఉదయ్ కుమార్ రెడ్డి సుజాత,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మిల కుమార్తె యూఎస్ఏలో సాఫ్ట్ వేరుగా విధులు నిర్వహిస్తున్నటువంటి మిట్టపల్లి మోనికా రెడ్డి మరియు సందీప్ రెడ్డిల కుమారుడు విదార్థ్ రెడ్డి యొక్క రెండవ జన్మదిన వేడుకలు వెలుగు చిన్నారులు వృద్ధుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.మిట్టపల్లి కుటు ంబ సభ్యులు వెలుగు సంస్థకి విచ్చేసి కేక్ కట్ చేసి,వృద్ధులకు, చిన్నా రులకు అల్పాహారం మరియు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు.వెలుగు సంస్థ నందు లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడమైంది. లూయి బ్రెయిలీ ఒక చీకటి ప్రపంచానికి వెలుగును అందించాడని, అంధులకు లిపిని కనుగొని వారి జీవితాలని మెరుగుపరిచాడని తెలియ జేశారు.వెలుగు వృద్ధాశ్రమం సూపరింటెండెంట్ మిట్టపల్లి ఉదయ్ కుమార్ రెడ్డి సుజాత,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,మోనికా,వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,సిబ్బంది,చిన్నారులు వృద్ధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు ముఖ్యమంత్రి జగన్ కు పట్టవా...!

## - టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ విమర్శలు

**మదనపల్లె,మేజర్న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టవా అని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు గుప్పించారు.పటణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడిలు చేపట్టిన నిరవధిక సమ్మె 25వ రోజుకు చేరుకుంది.25వ రోజైన శుక్రవారం ఈ సమ్మెకు ఆర్.జె.వెంకటేష్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే వైకాపా ప్రభుత్వం అణచివేయాలని చూడడం దుర్మార్గమన్నారు.ప్రజా సంకల్పయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని,వారి న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని జగన్ హామీ ఇచ్చారని,అయితే అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు పూర్తయినా పరిష్కరించకపోవడం ఆయన చేతకానితనానికి నిదర్శనమన్నారు.అంగన్వాడీలు ఉసురు వైకాపా ప్రభుత్వానికి తగులుతుందన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే,చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామనిభరోసానిచ్చారు. కార్యక్రమంలో అన్వర్ బాషా,రాటకొండ మధుబాబు,గండికోట గణేష్,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులను కాదు ఎస్పీడీని సస్పెండ్ చేయాలి

– ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేస్తున్న ఉద్యోగులను సస్పెండ్ చేయాలని చెప్పిన ఎస్పిడినే తొలుత విధుల నుండి తొలగించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండు చేశారు. కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ తోపాటు మరెన్నో సదుపాయాలు కల్పిస్తానని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారే చెప్పినా ఇప్పటివరకు అమలు కానందుకే వారు ఉద్యమ బాట పట్టారన్నారు. తమ కడుపు కాలి ధర్నాలు చేస్తున్న ఉద్యోగులకు బాసటగా నిలవాల్సిన ఎస్ పి డి ధర్నా చేస్తున్న వారిని విధుల నుంచి తొలగించాలని అధికారులకు సూచించడం దురహంకారమన్నారు. ఉద్యమాలు చేసే హక్కు ప్రతి ఉద్యోగికి ఉందని , తమ సమస్యల గురించి ప్రశ్నించే వారిని అణగదొక్కాలని చూస్తే సహించేది లేదన్నారు. ఈ ఉద్యమం ఆగాలంటే వారి సమస్యలను పరిష్కరించి దానికి సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు.

## వినూత్న నిరసన చేపట్టిన అంగన్వాడీలు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలోని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 25 రోజుకు చేరడంతో సామూహికంగా సెల్ ఫోన్లకు పూజ చేసి వినూత్న రీతిలో అంగన్వాడీలు నిరసన చేపట్టారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు అంగన్వాడి నాయకులు భాగ్యమ్మ మాట్లాడుతూ గత 25 రోజుల నుండి నిరోధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడంచాలా దారుణం అని అన్నారుప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి మా ప్రభుత్వం వస్తే తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఎక్కువఇస్తామని అన్నారు. ఇప్పుడున్న నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో కుటుంబ పోషణ భారం అవుతుందని అన్నారు. అలాగే సమాన పనికిసమానవేతనంఇవ్వాలనిరిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, మినీ అంగన్వాడి సెంటర్లుమెయిన్‌సెంటర్లుగాచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాసరి విజయ్ , సిపిఐ ప్రసాద్ ,లక్ష్మీదేవి, జ్యోతి, గంగాదేవి సుబ్బలక్ష్మి నరసమ్మ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పన్నర్స్ అభిరామ్ 7వ పుట్టినరోజు 7వ సారి రక్తదాన శిబిరం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం నగరిగుట్ట కి చెందిన పన్నర్స్ తిరు మల్లేశ్వరి, చలపతి కుమారుడు చిరంజీవి పన్నర్స్ అభిరామ్ 7 వ పుట్టినరోజు సందర్బంగా 7వ సారి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ కౌన్సిలర్ వెంకటపతి, వాటర్ ప్లాంట్ వీరారెడ్డి లు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో చలపతి, తిరు మల్లేశ్వరి ల బంధువులు, స్నేహితులు రక్తదానంచేసిఅభిరామ్‌నుఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రక్తనిధి సిబ్బంది హనుమకుమార్, మహమ్మద్ రఫీ, స్టాఫ్ నర్స్ లు తదితరులు పాల్గొన్నారు.



# మూడవ రోజుకు చేరిన మునిసిపల్ కార్మికుల సమ్మె




–కాంగ్రెస్,జనసేన,టిడిపి,బియస్పి, సిపిఐ పార్టీల సంఘీభావం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చట్ట బద్దంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం,పాలకులు అధికారులు కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని రాజకీయ పార్టీలు ఖండించాయి. శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమ్మె మూడవ రోజుకు చేరుకోగా సీపీఐ, ఏఐటీయూసీ, జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్, బియస్పి పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,జనసేన పార్టీ నాయకులు రాందాస్ చౌదరి,జంగాల శివరాం రాయల్,తెలుగు దేశం పార్టీ నాయకులు ఆర్.జె. వెంకటేష్,రాటకొండ మదుబాబు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్, బియస్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ లు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని,సమాన పనికి సమాన వేతనం ఇస్తానని చెప్పిన మాట నేటికీ అమలు చేయకుండా కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత నాలుగున్నర ఏళ్లగా అనేక మార్లు మున్సిపల్ కార్మికులపై కక్ష సాధింపు కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలు దఫాలుగా ఆందోళనలు చేపట్టినా పలితం లేక పోవడంతో విదిలేని పరిస్థితిలో సమ్మెకు దిగాల్సి వచ్చిందనిసమ్మెకుప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. సమానపనికిసమానవేతనం చెల్లించాలని, మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు, హెల్త్ అలవెన్సులు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు యదావిధిగా వర్తింప చేయాలని,మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కాలనీలుఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్,మస్తాన్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవా,ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గసహాయకార్యదర్శిముభారక్ ,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి నాగరాజు,పృథ్వీరాజ్,వరప్రసాద్,వాసు గోపాల్, ఇంద్రాణి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం

– మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వికసిత

**దువ్వూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జగునన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందుతుందని మండల ప్రత్యేక అధికారి ఓబులేసునందన్ ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ పి. వికసిత లు పేర్కొన్నారు. శుక్రవారం మనకు శాస్త్రపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఓబులేసు నందు ఎంపీడీవో జగదీశ్వరెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకుఅతీతంగా ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష అనే మహత్తర మైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నా రని, ఇలాంటి శిబిరం పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించే అవకాశం ఈజగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సాధ్యమవుతుందని,ఇలాంటి ఉచిత వైద్య కార్యక్రమాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసు కొని ఆరోగ్య వంతులుగా వుండిరాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా సాధించ వచ్చని తెలిపారు. ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ పి. వికసిత,రిమ్స్ హాస్పిటల్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన వైద్యులు డాక్టర్ కె.జి. గాయత్రి బృంద, గైనకాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీలత పాల్గొని వచ్చిన వారందరికీ పరీక్షలు నిర్వహించారు. 302 మందికి ఉచిత వైద్యం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ టి. మేరీసువర్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి పి. రాజగోపాల్, ఏఎస్ పల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సీఎం అపాయింట్మెంట్ కోసం అవినాష్ రెడ్డికి వినతి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ కోసం కడప ఎంపీ అవినాష్ రెడ్డికి గ్రామీణ వైద్యులు వినతి పత్రం అందజేశారు. ఆ మేరకు పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపన్న రాయల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రంగయ్య (ప్రొద్దుటూరు), దువ్వూరు మండల ప్రెసిడెంట్ అమీర్ భాషలు అవినాష్ రెడ్డి ని కలుసుకొని ముఖ్యమంత్రి జగన్‌తో సమస్యలు వివరించేందుకు అపాయింట్మెంట్ కావాలని వారు అవినాష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.ఎం.పి, పి.ఎం.పి లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నదే మా ఆకాంక్ష అన్నారు. ఏళ్ల తరబడి గ్రామీణ, పట్టణాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న తమకు గుర్తింపు కార్డులు లేని కారణంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. తమ సమస్యల పట్ల సీఎం జగన్ సానుకూలంగా స్పందిస్తారన్న ఆశ ఉందన్నారు. గతం ఎలా ఉన్నా భవిష్యత్తులో తమ ఉనికిని కాపాడు కావాలంటే గుర్తింపు కార్డులు తప్పనిసరి అన్నారు. జగన్ ద్వారానే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం మాకు ఉంది అన్నారు. అందుకే ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరమన్నారు. అపాయింట్మెంట్‌రాగానే దీర్ఘకాలికంగాఅపరిష్కృతంగాఉన్న సమస్యలను ముఖ్యమంత్రికి వివరిస్తామన్నారు. అపాయింట్మెంట్ కోసం విన్నవించుకున్న మా విన్నపానికి ఎంపీ అవినాష్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.

# గోవిందనామాలు పెడుతూ అంగన్వాడీల కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 25వ రోజున సమ్మెలో భాగంగా గోవింద నామాలతో దండం నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాద్‌మాట్లాడుతూ ఈనెల 5వతేదీ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల పైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అల్టిమేట్ జారీ చేసి భయభ్రాంతులను చేయడం చాలా దుర్మార్గమనీ, అంగన్వాడీలు బెదిరే ప్రసక్తే లేదని వారన్నారు. ఇప్పటికే 25 రోజులుగా సమ్మె చేస్తున్నను సీఎం పట్టించుకోవడంలేదని, ఇంకా 100 రోజులైనా సమ్మెకు సిద్ధంగా ఉంటామని వారు హెచ్చరిం చారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దుర్మార్గమైన పాలన చేస్తున్నాడని , మహిళలను రోడ్ల పైన ఉంచి తను మాత్రం ఏసీ గదిలో ఉంటూ ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండడం అన్యాయం అన్నారు. ఇలాంటిప్రభుత్వాలు రాబోయే రోజుల్లో గాలి కొట్టుకొని పోతాయనీ వారన్నారు . ఇప్పటికైనా మొండి వైఖరి మాని అంగన్వాడి లను చర్చలు పిలిపించి కనీస వేతనం పింఛన్ సౌకర్యం గ్రాడ్యుయేట్ పాత బకాయిలు అన్నిటినీ అమలు చేయాలని వారన్నారు. సిఐ టియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ అంగన్వాడి వర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులుమండలకార్యదర్శి సిఐటియు మండల నాయకులుబొజ్జచిన్నయ్య మేరీ, దస్తగిరిమ్మ జ్యోతిమ్మఅంగన్వాడివర్కర్స్అండ్‌హెల్పర్స్ పాల్గొన్నారు.

# వ్యక్తిగతం జోలికి వెళ్లడం తప్పు



## నేను వలస పక్షిని అయితే.. నీవు వలస పక్షి వే – సమావేశంలో బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి వ్యక్తిగతంగా మాట్లాడడం చాలా తప్పు అని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశంపార్టీరాష్ట్రప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజక వర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. శుక్రవారం నాడు రాజంపేట పట్టణం లోని బత్యాల భవన్ లో విలేకరుల సమా వేశం నిర్వహించారు., ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తాను సంస్థాగతంగా మాత్రమే మాట్లా డానని, మల్లికార్జున రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని తప్పుపట్టారు. లినిన్న నందలూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మేడా దండుకో దోచుకో, వలస పక్షులు, గంజాయి వనం లాంటి పెద్ద పెద్ద పదాలతో మాట్లాడుతూ వ్యక్తిగతంగా తనపై విమర్శలు చేసినందుకు ఈరోజు నేను స్పందిస్తూ మీడియా సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడిన మాటలకు ఒక్కొక్కదానికి తప్పకుండా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నానని చెప్పారు. లిఇసుక దందా కోసం అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు ఎత్తకు ండా అధికా రులపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టు కొట్టుకు పోవడానికి మీరు కారణం కాదా.? ప్రాజెక్టు కొట్టుక పోవడం పట్ల ప్రపంచంలోని అనేక మంది నిపుణులు తీవ్రంగా విమర్శించారు. అది మీకు తెలియదా అన్నారు. మళ్లీ చెబుతున్నా ఈ తప్పు మీ వల్లే జరిగిందని తప్పు పట్టారు. అదేవిధంగా రాజంపేట జిల్లా కేంద్రం కాకపో వడం, మెడికల్ కాలేజీ నీ ముఖ్యమంత్రికి చెప్పి మంజూరు చేయించలేకపోవడం,రాజంపేట నియోజకవర్గంలో ఉన్నటు వంటి ఎన్నో సమస్య లను పరిష్కరించక పోవడం ఎమ్మెల్యే చేసిన తప్పిదము కాదా అని ప్రశ్నించారు. ఇక నేను వలస పక్షి అని మీరు అంటున్నారు. మాకు రాజం పేటలో ఇల్లు ఉంది. మీకు రాజం పేటలో ఇల్లు ఉంది. నువ్వు పక్క మం డలమైన నందలూరు మండలం నుంచి పార్లమెం టు కేంద్రమైన రాజంపేటకు వచ్చావు, నేను కూడా పక్క మండల మైన రైల్వేకోడూరు నుంచి ఆ పార్టీ అధినాయకుడు చంద్రబాబుఆదేశాలమేరకు రాజంపేటకే వచ్చాను. ప్రతిరోజురాజంపేట నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజల సమస్యలపై నిత్యం పోరాడుతున్నాను. అయి నప్పటికీ నన్ను వలస పక్షిని అంటున్నావు కదా నేను వలస పక్షిని అయితే.. నువ్వు కూడా వలస పక్షి వే కదా.. అని దుయ్యపట్టారు. నీవు ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఇసుక, మైనింగ్, భూములు దందాలు నిర్వహిస్తూ ఎర్రచందనం స్మగ్లర్లకు అండగా ఉంటూ అన్నమయ్య ప్రాజెక్టు తెగిపో వడానికి కారణమై 32 మంది ప్రాణాలు పట్టణ పెట్టుకున్నావు కదా నీ గురించి నేను కాదు రాష్ట్రంలో ఎవరిని అడిగినా నీ పేరే చెబుతున్నారని ఆరోపించారు.నేను విమర్శిం చిన మాటల్లో నిజమే లేదంటే వెంటనే కాణిపాకం వినాయక స్వామి గుడికి వచ్చి ప్రమాణం చేస్తారని సవాల్ విసిరారు. నువ్వు మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలను మీడియా వారు ప్రచురిస్తే మీడియా వారిపైదావావేస్తాననిఅంటున్నావు కదా..ప్రభుత్వ నిధులతో రాజంపేట నియోజకవర్గం లో కొన్ని పనులను చేసి ఆ పనులన్నీ నీ సొంత నిధులతో చేసినట్టు ఒక పుస్తకాన్ని ప్రింట్ చేసి మీ తల్లి పేరు మీద అంకితం చేస్తున్నానని బహిరం గంగా పుస్తకాన్ని విడుదల చేసి మరీ చెప్పావు కదా అది తప్పు కాదా అని విమర్శించారు.అసలు నీవు వైసిపి ప్రభుత్వంలోఎమ్మెల్యేఅయినప్పటినుంచి రాజంపేట నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి పనులు చేసావో చెప్పు నేనే స్వయంగా లక్ష కాపీలు ప్రింట్ చేయించి నియోజకవర్గ ప్రజలకు పంచుతానని తెలిపారు..ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిక్షాటన చేసి రోడ్డుపై భోజనం చేసిన మున్సిపల్ కార్మికులు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న11వ రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం మున్సిపల్ ఆఫీస్ వద్ద బిక్షాటన చేశారు. అనంతరం వచ్చిన డబ్బులతో మున్సిపల్ ఆఫీసులో నడి రోడ్డు మీద భోజనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి కుందవరం సాల్మన్, పట్టణ అధ్యక్షులు చంటి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికుల వేతనాలు పెంపుకు నిధులు లేవని బుకాయించడం తగదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి–సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆప్కాస్ రద్దు చేయాలని, క్యాబ్ డ్రైవర్లకు 18500 జీతం ఇవ్వాలని, కరోనా సమయంలో తీసుకున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని, జీతంలో సగం పింఛన్ ఇవ్వాలనిడిమాండ్ చేశారు.కార్మికులకు ఎన్నికల ముందు, తర్వాత మాట ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు మాట తప్పి హామీలను తుంగలో తొక్కారని, మున్సిపాలిటీలో జనాభా పెరుగుతున్నా, పౌర సేవలు పెరుగుతున్నా, ఇటు కార్మికులను, అటు పౌరులను పన్నులు, భారాల పెంపుపై ఆదేశాలిస్తున్న కేంద్రం, మోడీ కార్మికుల వేతనాలు పెంపు విషయంలో మౌనం వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మక్కు అవుతున్నదని, ప్రభుత్వం ఒకవైపు కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతూ, మరోవైపు నిర్బంధానికి పాల్పడుతు, అరెస్టులకు పూనుకుంటు, పోటీ కార్మికులతో రెచ్చగొట్టే చర్యలకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని వివరించారు. కార్మిక ఆందోళనలతో పరిస్థితి మరింత జటిలమవుతున్నదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి మౌనం వీడి, ప్రత్యక్షంగా జోక్యం చేసుకోని కార్మిక డిమాండ్లను అంగీకరించి సమ్మె పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికులు చేస్తున్న సమ్మె, ఆందోళనలకు ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు మద్దతు పలకాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.సమ్మెకు మద్దతుగాచైతన్య మహిళా సమితి పీకేఎస్ రాష్ట్ర కమిటీ పద్మ, జిల్లా నాయకులు నాగేంద్ర మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోశాధికారి రాఘవ, సహాయ కార్యదర్శులు వై.మోహన్,ఉపాధ్యక్షులు గుర్రమ్మ, రమాదేవి, ప్రమిళమ్మ, నీతమ్మ, అన్నపూర్ణ, శాంతి, లంక రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిట్ట నిలువునా ముంచుతున్న దళారులు

– ఉల్లి పండించిన రైతుకు ఏమి లాభం లేదు కానీ దళారుల పంట పండుతోంది

– పెద్ద బళ్లారి సన్నటి ఉల్లి పాయలను చౌకగా కొని అధిక ధర పలుకుతున్న కేపీ ఉల్లిలో కలిపి అమ్మి సొమ్ము చేసుకుంటున్న దళారులు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** పాలల్లో కల్తీ బియ్యం లో కల్తీ పప్పులో కల్తీ చూసాం ఎర్రగడ్డల్లో( ఉల్లిపాయలు) కల్తీ ఇదేంటి అనుకుంటున్నారా మైదుకూరు ప్రాంతంలో జరుగుతున్నఎర్రగడ్డల( ఉల్లిపాయల ) కల్తీ నయా దందాఉల్లి పండించిన రైతుకు ఏమి లాభం లేదు కానీ దళారుల పంట పండుతోంది.రైతులను నిట్ట నిలువునా ముంచుతున్న దళారులు రైతులు అప్పులు తెచ్చి పంటలు పండిస్తున్న రైతులకు సరైన ధర లేక రైతులు లబోదిబో మని మొత్తుకుంటున్నా వారి కష్టాన్ని ఆలోచించకుండా దళారీలు మోసంతో రైతులను మోసం చేస్తున్నారని కర్నూలు కేంద్రంగా కోట్లు సంపాదిస్తున్న ఎర్రగడ్డల దళారులు.కేపీ ఉల్లి రకం క్వింటా ధర 6 నుండి 8 వేల మధ్యలో పలుకుతుండడంతో దాన్ని వరంగా మార్చుకున్న దళారులు.పెద్ద బళ్ళారి ఉల్లిపాయలు రకం 2000నుండి 2500 పలుకుతోంది.పెద్ద బళ్లారి సన్నటి ఉల్లి పాయలను చౌకగా కొని అధిక ధర పలుకుతున్న కేపీ ఉల్లి లో కలిపి అమ్మి సొమ్ము చేసుకుంటున్న దళారులు.వ్యవసాయ శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించాలని మైదుకూరు ప్రాంత రైతులు కోరుతున్నారు.



# 25వ రోజుకు చేరిన అంగన్వాడీల ఆందోళన..



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరసన సమ్మెకు పాతిక రోజులు పూర్తయింది. శుక్రవారం ఈ సందర్భంగా అంగన్వాడీలు తమ నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. ఐసిడిఎస్ కార్యాలయం నుండి వందలాదిగా అంగన్వాడీలు తంబళ్లపల్లె పురవీధుల్లో ప్రభుత్వ మొండివైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తంబళ్లపల్లె పురవీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి అనంతరం తంబళ్లపల్లె నడిబొడ్డున మానవహారంగా ఏర్పడి ప్రభుత్వ నిరంకుశ వైఖరి పై వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. తమ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని మా సమస్యలుపరిష్కరించేవరకుఉద్యమంచేస్తామని అంగన్వాడీలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

– అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 17 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.శుక్రవారం మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో 17 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసి వారికి వైద్యుల సలహాలు,సూచనలు అందించి అవసరమైన మందుల ఇచ్చి వారిని వారి ఇండ్లకు పంపడం జరిగిందన్నారు.ముఖ్యంగా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కంటిచూపు మంద గించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి లయన్స్ క్లబ్ అండగా నిలుస్తుందన్నారు.ఇందుకోసం మదనపల్లె లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా కంటి పరీక్షా శిబిరాలను ఏర్పాటు చేసి కంటిలో శుక్లము ఉన్న వారిని గుర్తించడం జరుగుతుందని చెప్పారు.అలా గుర్తించిన వారికి మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి కంటి వెలుగును ప్రసాదించడంతో పాటు వారి కుటుంబాలకుభరోసా ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్,వీఆర్వో లయన్ గౌతమ్ రెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోసారి రక్తదానం చేసిన జర్నలిస్ట్ పుల్లయ్య

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** శ్రీ అవధూత కాశినాయన మండలం వద్దమానుగ్రామనికి చెందిన సుశీలమ్మ అనే మహిళ కు పోరుమామిల్లలోని ప్రసాద్ హాస్పిటల్ నందు ఆపరేషన్ నిమిత్తమై హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఓ పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ సంప్రదించగా అతను వెంటనే స్పందించి పోరుమామిళ్ల గిరినగర్ గ్రామానికి చెందిన బద్వేల్ మీడియా ప్రతినిధి వరికుంట్ల పుల్లయ్య ఆలయాస్ రాజశేఖర్ ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపించారు.ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ రసూల్, ప్రసాద్ లు అడిగిన వెంటనే , రక్త దానం చేసినందుకు పుల్లయ్యను అభినందించారు .ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900, 9182990214 వాట్స్ అప్ నంబర్ కి మెసేజ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు అఖిల్ %ు% హాస్పిటల్ లాబ్ సిబ్బంది రమణ పాల్గొన్నారు.



# కమిషనర్‌ను గౌరవప్రదంగా కలిసి వినతి పత్రం సమర్పించిన ఏపీ దివ్యాంగులు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** విజయవాడలోని విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయంలో కమీషనర్ రవిప్రకాష్ రెడ్డి గారితో ఏపీ దివ్యాంగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఐరాల మండలానికి చెందిన కొణతం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు కమీషనర్ తో మాట్లాడుతూ వికలాంగుల హక్కుల చట్టం – 2016, 92 సెక్షన్ పై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అధికారులకు అవగాహన లేమితో దివ్యాంగులు అన్యాయానికి గురవుతున్నారని, తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు ఉన్నతాధికారులకు అవగాహన కల్పించి వికలాంగులకు సత్వర న్యాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. 2016 – దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఏపీఎస్ఆర్టీసీ నందు సూపర్ లగ్జరీ, లగ్జరీ, మెట్రో, డీలక్స్, ఎక్స్ ప్రెస్ తదితర సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ వికలాంగులకు రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలతో భర్తీ చేయాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్ హెచ్ ఎఫ్ డి సి ఋణాలను, రైతు ఋణ మాఫీ, డ్వాక్రా ఋణ మాఫీ మాదిరిగా దివ్యాంగుల ఋణాలను మాఫీ చేయాలని కోరడం జరిగింది.దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ మేరకు స్థానిక సంస్థల నుంచి రాజ్యసభ వరకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమీషనర్ రవిప్రకాష్ రెడ్డి కి ఏపీ దివ్యాంగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు ఛాన్ బీ, గౌరవ అధ్యక్షులు ఉమాపతి పిళ్ళై, ప్రధాన కార్యదర్శి జిలానీ బాషా, కోశాధికారి రామరాజు, కార్యవర్గ సభ్యులు అశోక్ వర్ధన్ తదితరులు అందజేశారు. కమీషనర్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

# సచివాలయాలకు దూరమవుతున్న వీఆర్వోలు




**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పరిపాలన వ్యవస్థను గ్రామస్థాయికి తీసుకువెళ్లాలని సంకల్పించి గ్రామంలో సచివాలయాలు నిర్మించి అనేక రకాల ఉద్యోగస్తులను సచివాలయంలో ఉండాలని ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసినప్పటికీప్పటికి కూడా చిట్వేలి మండలంలో ముఖ్యంగా రెవెన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించిన వీఆర్వోలు సచివాలయాలకు నామమాత్రంగా మాత్రంగా మాత్రమే వెళ్లి మండల కార్యాలయంలోనే ఉన్నారు అని విమర్శలు వస్తున్నాయి. గ్రామాలలో పూర్తిగా వారి బాధ్యతలు నిర్వర్తించినప్పుడు ప్రజలు మండల స్థాయికి రావలసిన అవసరం ఉండదు దురదృష్టం చిట్వేలి మండలంలో వీఆర్వోలకు చిట్వేలి లో ప్రత్యేక కార్యాలయము ఉండటంతో అందరూ వీఆర్వోలు ఆ కార్యాలయంలోనే తిష్ట వేయడం ప్రజలు మండలాలకు వారి పని కోసం రావలసి వస్తున్నది తక్షణమే ఉన్నతాధికారులు దృష్టి ఉంచి సచివాలయాలకు వెళ్ళే విధంగా వీఆర్వోలను ఆదేశించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చే దానికి అధికారులు కృషి చేయాలి తప్ప వారి సౌలభ్యం కోసం ప్రవర్తించకూడదని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# భార్యకు మోసం చేసిన భర్త..

- మరో మహిళతో వెళ్లిపోవడంతో మనస్థాపం..
- ఉన్న ఇంటిని అత్తమామలు లాగేసుకున్న వైనం..
- మనస్తపంతో విషం తాగి బాధితురాలు ఆత్మహత్యాయత్నం...

**మదనపల్లి మేజర్ న్యూస్ :** భర్త మోసం చేసి మరో మహిళతో వెళ్లి పోవడమే కాకుండా, నిలువ నీడ లేకుండా ఉన్న ఇంటిని కూడా అత్తమామలు లాగేసుకున్నారు. దీంతో వీధిన పడ్డ ఆ ఇల్లాలు దిక్కుతోచని స్థితిలో పడింది. తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన వారు కూడా న్యాయం చేయకుండా ఆమెనే దూషించడంతో.. తనకు ఇక ఎక్కడా న్యాయం జరగదని భావించి ఇంట్లో ఉన్న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాధితురాలు కుటుంబ సభ్యులు ముదివేడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఎలా ఉన్నాయి.. కురబలకోట మండలం, చింతమాకులపల్లి పంచాయతీ, నంది రెడ్డి గారి పల్లికి చెందిన ఖాదరవల్లి భార్య నసీబ్ జాన్ (29) కి ముగ్గురు ఆడబిడ్డలు ఉన్నారు. ఖాదరవల్లి తనకు ముగ్గురు ఆడబిడ్డలు పుట్టారని నసీబ్ జాన్ ను వదిలేసి రెండేళ్ల కిందట మరో మహిళతో ఎక్కడికో వెళ్లిపోయాడు. అప్పటినుంచి పలుచోట్ల గాలించిన ఆమెకు భర్త ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో కూలి పనులు చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటూ వచ్చిన నసీబ్ జానుకు అత్తమామలు వేధించడమే కాకుండా ఇంటిది కూడా లాగేసుకుని బయటికి గెంటేశారు. దీంతో చేసేదిలేక ఆ ఇల్లాలు తనకు న్యాయం చేయాలని ముదివేడు పోలీసులను గురువారం సాయంత్రం ఆశ్రయించింది. వారు న్యాయం చేయకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది ఇంటికి చేరుకున్న నసీబ్ జాన్ పురుగుల మందు తాగి బలవన్మరణానికి యత్నించింది. స్థానికులు గుర్తించి బాధ్యతరాలని వెంటనే 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైనవైద్యంఅందించారు.దీంతో ఆమె ప్రాణాపాయంతప్పికోలుకుంటూఉంది. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



# అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు

## జేసీ జి.గణేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సమావేశం



**కడప మేజర్ న్యూస్ :** జిల్లాలో అర్హులైన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేస్తామని జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్ కు సంబంధించి.. జిల్లా మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి, అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ సైట్స్ ఇవ్వడానికి కమిటీ అంగీకారంతెలిపిందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు, పిరియాడికల్,ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు జీవోలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయి స్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందన్నారు. హౌస్ సైట్స్ సంబంధించి 06-01-2024 (శనివారం) చివరి తేదీ కావున జిల్లాలో... అర్హత ఉండి ఇంకా అప్లై చేసుకోని పాత్రికేయులు నిర్దేశించిన వెబ్ సైట్‌లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన డాక్యుమెంట్లను అప్లోడ్ చేసి, సదరు కాపీలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లోసరైనస్థలం గుర్తించాలని ఆర్డిఓలనుఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి మీడియాజర్నలిస్ట్‌హౌసింగ్‌కమిటీ సభ్యులు ఆర్డీవోలుకడప, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల మధుసూధన్,శ్రీనివాసులు,వెంకటరమణ, వెంకటేశ్వర్లు,కన్వీనరుజిల్లా సమాచార పౌర సంబంధాల అధికారివేణుగోపాల్‌రెడ్డి,సాక్షిబ్యూరో బాల కృష్ణారెడ్డి, 10 టీవీ రిపోర్టర్ కార్తిక్, డివిజినల్ పీఆర్వో సునీల్ సాగర్, తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీ హయాంలో ప్రజలపై పన్నుల పోటు

## – మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ హయాంలో ప్రజలపై అధిక పన్నుల భారం పడుతోందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 49వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 30వవార్డు మిట్టమడి వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. కరెంటు చార్జీల మోతలపై సామాన్యులు ఆవేదన చెందుతున్నారని వివరించారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మార్తల గురివిరెడ్డి, చీమల రాజశేఖరరెడ్డి,వద్దిరెడ్డిరామమునిరెడ్డి,దేవిరెడ్డిగురివిరెడ్డి, మాందాడి గురివిరెడ్డి, బస్సుభాస్కర్, భరత్ కుమార్ రెడ్డి, సాంబశివారెడ్డి, టి శ్రీనివాసులరెడ్డి, మేస్త్రి సుబ్బారెడ్డి, చిన్నన్న, మార్తల భాసకరరెడ్డి, శివరాం రెడ్డి, కార్తీక్ నారపురెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, పాములేటి నరసింహులు, యర్రన్న, సోమా బాలయ్య, తలారి పుల్లయ్య, టప్పా మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# కంటే కూతుర్నే కను.... పాడెమోసి తల్లి రుణం తీర్చుకున్నారు..



**రాజుపాళెం మేజర్ న్యూస్:** నవ మాసాలు మోసి పెంచి పెద్ద చేసి వారిని ప్రయోజకులను చేసిన కన్న కొడుకుల కన్నా తాము ఏమి తీసిపోమంటూ అనారోగ్యంతో మృతి చెందిన తల్లి పాడెమోసి నా ఆ కూతుర్లు శభాష్ అనిపించుకున్నారు రాజుపాళెంమండలం గోపాయపల్లె గ్రామానికి చెందిన గంగిరెడ్డి వెంకటలక్ష్మమ్మ (75) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె భర్త 30 ఏళ్ల క్రితమే మరణించారు. వృద్ధురాలకు ఐదు మంది కూతుర్లుజన్మించారుమగసంతానంలేదుఉన్న కాడికి కూతుర్లను గొప్పింటి సంబంధాలతోనే వివాహం జరిపించింది ఐదు మంది కూతుర్లను పర్లపాడు,పెద్ద జొన్నవరం, హైదరాబాదులో ఇద్దరు గోపాయ పల్లె గ్రామంలో ఒకరు నివాసం ఉంటున్నారు. తల్లి మరణ వార్త విని కూతుర్లు గోపాయ పల్లె గ్రామానికి చేరుకున్నారు .శుక్రవారం తల్లి అంత్యక్రియలో భాగంగా పాడెను కూతుర్లే మోసుకుంటూ వెళ్లి గ్రామంలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. శవాన్ని మూసుకెళ్తున్నప్పుడు హిందూ సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియల్లో భాగంగా చేయాల్సిన పనులన్నీ కూతుర్లే నిర్వహించారు. కని పెంచిన తల్లి రుణం ఈ విధంగా తీర్చుకున్నారు

# 7న రైతు శిక్షణ శిబిరం...



**పెద్దతిప్ప సముద్రం,మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలం, మదమూరు సమీపంలో కొండా ఫామ్స్ వద్ద ఆదివారం రైతు శిక్షణ శిబిరం కొండ నరేంద్ర మరియు వ్యవసాయశాఖఅధికారులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరం లో రాష్ట్ర జాతీయ స్థాయి లో వ్యవసాయం (అగ్రికల్చర్)లోఅవార్డులుగ్రహించిన అగ్రికల్చర్ అధికారులచే మరియు అనుభవజ్ఞులైన రైతుల చేత నూతన పద్ధతులలో వ్యవసాయం చేసే మార్గలు, హార్టికల్చర్ మరియు సెరికల్చర్ అవగాహన, నూతన పద్ధతులలో గొర్రెలు మేకలపెంపకం గురించి చర్చ మరియు ప్రభుత్వ సబ్సిడీలపైన అవగాహన సహజ వ్యవసాయం సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పించబడును. ఈ శిక్షణ శిబిరానికి పరిసర ప్రాంత రైతులు మరియు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కొండా ఫార్మ్స్ అధినేత కొండ నరేంద్ర తెలిపారు.

# అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లాలో నవరత్నాలు..ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన 15,802 మంది లబ్ధిదారులకు రు.615.93 కోట్ల లబ్ధి




అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :
శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్, డిఆర్డిఏపిడి సత్యనారాయణ, జిఎస్ డబ్ల్యు ఎస్ ఏఓ మనోహర్ రాజు, డ్వామా పిడి మద్దిలేటి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన వారందరికీ నగదు జమచేయడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారాఅన్నమయ్యజిల్లాలో15,802మంది లబ్ధిదారులకు గాను రూ.615.93 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు.ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా26 మంది లబ్ధిదారులకు 6.24 లక్షలు, వైయస్సార్ ఈబిసీ నేస్తం ద్వారా 190 మందికి 28.50 లక్షలు, జగనన్న చేదోడు ద్వారా 470 మందికి 47.00 లక్షలు, జగనన్న అమ్మఒడి ద్వారా2480మందికి 352.99 లక్షలు, వైయస్సార్ వాహన మిత్ర ద్వారా 155 మందికి 22.30 లక్షలు, వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా 62 మందికి 53.90 లక్షలు, వైయస్సార్ కాపు నేస్తం ద్వారా 58 మందికి 8.70 లక్షలు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో రైస్ కార్డ్స్479 మందికి, ఆరోగ్యశ్రీ కార్డులు 2149 మందికి, హౌస్ సైట్ పట్టాలు 2923 మందికి, పెన్షన్ కార్డులు 3210 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈసందర్భంగాఅన్నమయ్య జిల్లా లో నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన 15,802 మందికి రు.615.93 కోట్లరూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్,చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు.







# ఈడిగ సంఘం బలోపేతానికి కృషి చేద్దాం

## – జిల్లా అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్



**కడప మేజర్ న్యూస్:** ఈడిగ(గౌడ)సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కడప పట్టణంలోనీ విశ్వేశ్వరయ్య భవన్ నందు ఆ సంఘ కార్యదర్శి సుబ్రహ్మణ్యం గౌడ్, యువజన అధ్యక్షుడు జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు ఐకమత్యంతో పని చేస్తామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల పరిధిలో 5 ఏకరాల స్థలం కేటాయించాలని, అందులో నీటివసతి, హైబ్రీడ్ ఈతచెట్లు ఇవ్వాలని కోరారు. పెరిగిన జనాభా ప్రాతిపదికన మరిన్ని టీఎఫ్టీలను మంజూరు చేయాలన్నారు. అంతేకాకుండా 50 ఏళ్లు పైబడిన ఈడిగ కుటుంబ పెద్దకు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రాధిక గౌడ్, డైరెక్టర్లు రామచంద్ర, సురేష్ గంగాధర్ గౌడ్, అసోసియెట్ అధ్యక్షుడు ఓబులేస్ గౌడ్, కోశాధికారి మునిరత్నంగౌడ్, జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు లింగమూర్తి పాల్గొన్నారు.

# మామిడి తోటలో పూత దశలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచిదిగుబడులు

## లక్కిరెడ్డిపల్లె ఉద్యాన శాఖ అధికారిని నాగమణి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మామిడి తోటలలో పూత, పిందె దశలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించుకోవచ్చునని లక్కిరెడ్డిపల్లి ఉద్యాన శాఖ అధికారిని నాగమణి పేర్కొన్నారు.మండలంలోని కొనంపేట, బి.యర్ర గుడి, దప్పేపల్లి గ్రామముల నందు ఉద్యాన శాఖ అధికారి ని నాగమని అధ్వర్యంలో మామిడి పూత పిందే సమయంలో చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పూత త్వరగా ఒకే సారి రావడానికి మరియు ఆడ పూల శాతం పెరగడానికి 13-0-45 (మల్టీ %ఎ%) 10 గ్రా. లీటర్ నీటికి మరియు మ్యా%శీ%గో స్పెషల్ 5 గ్రా. లీటర్ నీటికి లేదా ఫార్ములా-4ఏ 5 గ్రా.లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.మామిడి లో పూమొగ్గ దశలో తేన మంచు పురుగు, మసి తెగులు, పక్షి కన్ను తెగులు, బూడిద తెగులు ఆశించే అవకాశం ఉందని వీటి నివారణకు మోనోక్రోటోపాస్ 1.6 మి లీ. ఒక లీటర్ నీటికి మరియు మ్యా%శీ%కోజెబ్ 2 గ్రా. లీటర్ నీటికి పిచికారి చేయాలని సూచించారు.పచ్చి పూత దశలో ఆశించే తేన మంచు పురుగు, బూడిద తెగులు,పక్షి కన్ను తెగులు నివారణకు బుప్రోఫెజిన్ 1.5మి లీ. లీటర్ నీటికి మరియు కంటాఫ్ 2 మి లీ లీటర్ నీటికి మరియు అజాడిర్రెక్టిన్ 2 మి లీ లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు.తెల్ల పూత దశలో ఎలాంటి రసాయన మందులు పిచికారీ చేయకూడదని తెలిపారు. మామిడి నల్ల పూత దశ లో పిందె బఠాణీ గింజ సైజులో ఉన్నప్పుడు ఆశించే తేనె మంచు పురుగు, తామర పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు, మరియు పిందె రాలడం నివారణ కు బుప్రోఫెజిన్ ం ఎసిఫెట్ 1 గ్రా. లీటర్ నీటికి మరియు సాఫ్ 2 గ్రా. లీటర్ నీటికి మరియు ప్లానోఫిక్స్ 0.25 మి లీ లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మామిడి పిందెలు గోలి కాయ నుండి నిమ్మ కాయ సైజు ఉన్నప్పుడు 10 సంవత్సారాలు పై బడిన చెట్లకు రెండవ సారి ఎరువులు అనగా యూరియా 1 కేజీ, పొటాష్ 750 గ్రా. చెట్లకు చొప్పున భూమిలో వేసి ఫిబ్రవరి, మార్చి నెలల్లో నీటి తడులని 15 రోజులకొక సారి ఇవ్వాలని సూచించారు.మామిడి గోలికాయ దశ నుండి నిమ్మ కాయ దశ వరకు ఆశించే తోడిమ కుళ్ళు తెగులు నివారణకు అమిస్టార్ 1 మి లీ. లీటర్ నీటికి లేదా నాటివో 1 గ్రా.లీటర్నీటికిపిచకారి రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు హరిత,అనూష,రమేష్,పావని రైతులు పాల్గొన్నారు.